VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 277] విజయవాడ 30—12—1966 శుక్రవారం [6 పేజీలు 10 పై.

కంకి - కొడవలి
కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల గుర్తు

ఆసియా - ఆఫ్రికా దేశాల ఆర్థికాభివృద్ధికి సోవియట్ యూనియన్ స్నేహ హస్తం

వందల కొలది భారీ, కీలక పరిశ్రమలకు ఇతోధిక సహాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 21

1966 సంవత్సరంలో ఆసియా, ఆఫ్రికా దేశాలకు సోవియట్ యూనియన్ 26 కోట్ల రూబుళ్ళ విలువగల యంత్రాలను అందజేసింది.

350 కోట్లు రుబుళ్ళమేరకు దీర్ఘ కాలిక రుణాలుగా సోవియట్ యిచ్చిందని "టాస్" ప్రకటించింది.

ఈ నిధులలో 75 శాతంమేరకు ఆసియా, ఆఫ్రికా దేశాలు తమ పారిశ్రామికాభివృద్ధికి వినియోగించుకున్నాయి 50 శాతం కీలక భారీ పరిశ్రమల స్థాపనకు వినియోగించుకున్నాయి

ఆసియా ఆఫ్రికా దేశాల్లో 600 పరిశ్రమలను స్థాపించటానికీ, ఆధునికీకరణ మొనరించడానికి సోవియట్ యూనియన్ పూనుకున్నది వీటిలో 190 పరిశ్రమలు అప్పుడే ఉత్పత్తి ప్రారంభించాయి గూడా.

సోవియట్ అనుభవాల స్వీకారానికి భారత్ సిద్ధం

డాక్టర్ కొఠారి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 21

శాస్త్రీయ పరిశోధనలలో సోవియట్ యూనియన్ అనుభవాల్ని అందుకోడానికి, జాతీయ ఆర్థికవ్యవస్థ అభివృద్ధికి ఆ విజ్ఞానాన్ని వినియోగించుకోవానికిభారతదేశం సంతోషంతో అంగీకరిస్తుందని విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులు డాక్టర్ కొఠారి నేడిక్కడ చెప్పారు.

భారతశాస్త్ర వేత్తలకు, సోవియట్ యూనియన్ శాస్త్రవేత్తల ప్రతినిధి వర్గానికి మధ్య జరుగుతున్న తొలి సంప్రతింపులలో ఆయన మాట్లాడారు. భారత సోవియట్ సాంస్కృతిక వినిమయ కార్యక్రమం క్రింద భారతదేశంలో ఒక నెల పర్యటించవానికి వచ్చిన శాస్త్రవేత్తలతో కూడిన సోవియట్ ప్రతినిధివర్గం యిప్పటికి వచ్చింది.

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన సైన్సు విభాగ అధ్యక్షులు, సైన్సులో స్నాతకాధ్యాపకులు యీ సంప్రతింపులకు హాజరైనారు.

సోవియట్ సైన్సు ఎకాడమీలకు, లేబొరేటరీలకు, ఉన్నత విద్యా సంస్థలకు మధ్య ఏర్పరచిన పని విభజనను గురించి డాక్టరు కొఠారి వివరించారు.

లోక్ సభకు శ్రీ డాంగే

బొంబాయి మధ్య దక్షిణ నియోజకవర్గం నుంచి పోటి

బొంబాయి, డిసెంబరు 21

బొంబాయి దక్షిణ మధ్య నియోజకవర్గం నుంచి భారత కమ్యూనిస్టు పార్టి చైర్మన్ శ్రీ యస్. ఎ డాంగే పోటీచేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నేడు ప్రకటించింది.

పార్టి యీ రాష్ట్రంలో ఆరు లోక్‌సభ స్థానాల్లో పోటి చస్తుంది. ఈ స్థానాల్లో పోటి చేసే అభ్యర్థుల పేరు: శ్రీ డాంగే; శ్రీ నానాపాటిల్; శ్రీనివాస్‌రావ్ జాదవ్; మాధవ రావ్ గైక్వాడ్; శ్రీ వి.కె.నాథ్ భగవత్; శ్రీ స. వికాదా పాటిల్.

ఇండిపెండెంటుగా శ్రీకృష్ణమీనన్

న్యూఢిల్లీ, డిసెంబరు 21

బొంబాయి ఈశాన్య నియోజకవర్గం నుంచి శ్రీ కృష్ణమీనన్ యిండిపెండెంటుగా పోటి చేయడం ఖాయమైనట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

శ్రీ మీనన్ యీ విషయం గురించి వెంటనే తేమి చెప్పడానికి నిద్రపడలేదు. వారాంతంలో యే విషయమైనా ప్రకటిస్తానని ఆయన అన్నారు. ఆయన రేపే బొంబాయి వెళ్ళుతున్నారు.

కాకినాడ పార్లమెంటు నియోజకవర్గానికి శ్రీ పి. ఎస్. శర్మ

కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటి

విజయవాడ డిసెంబరు 21

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎన్నికల కార్యాలయంనుంచి శ్రీ ఎ. వి. కృష్ణారావు గారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ పి. యస్. శర్మగారు పోటి చేస్తున్నారు.

రాజమండ్రి పార్లమెంటుకు, పిఠాపురం అసెంబ్లీకి, అమలాపురం తాలూకాలోని చెయ్యేరు, అమలాపురం నియోజకవర్గాలలో ఒక దానికి త్వరలో అభ్యర్థులను ప్రకటించనున్నారు.

రాష్ట్రంలో పి. యస్. పి. అభ్యర్థుల జాబితాను జనవరి ఒకటవ తేదీన తుదిరూపం యిస్తారు.

ఉత్తర వియత్నాంలో పౌర నివాసాలపై అమెరికా అగ్నివృష్టి

యెన్‌పీన్ నగరంలో అనేక గృహాల ధ్వంసం; 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక రెండవరోజు కథనం

న్యూయార్క్, డిసెంబరు 23

ఉత్తర వియత్నాంలో యెన్‌పీన్ నగరంపై అమెరికా విమానాలు బాంబులు వేసి పౌర నివాసాలను నేలమట్టం చేసిన ఘోరవిధ్వంసకాన్ని మారణకాండను న్యూయార్క్ టైమ్స్ పత్రిక మళ్ళీ నేడు ప్రముఖంగా ప్రకటించింది.

డిసెంబర్ 24 న జరిగిన యీ దాడిలో అనేక గృహాలు భస్మీపటలం అయ్యాయని, హనోయ్‌లో వున్న న్యూయార్క్ టైమ్స్ పత్రిక మేనేజింగ్ సంపాదకులు హరిసన్ సాలిస్‌బరీకు మాత్రమే సమాచారం అందినదనీ మేము యీ పత్రికలో ప్రకటించింది. గత శుక్రవారం ఆయన ఆక్షేపణ చేశారు.

హనోయ్ నగరంలోవున్న సాలిస్‌బరీ వంతెనమీదుగా వెళ్ళానని, వంతెనలకు గురిగా చేసుకొని బాంబు దాడులు జరిపినట్లు కనబడుతున్నదనీ, బాంబులు జరిపించిన ప్రతిపాదే నివాసగృహాలమీద పడ్డాయని ఆయన అన్నారు.

యెన్‌పీన్‌లో తమ లక్ష్యం రైలు [illegible] జరిపిన వియత్నామ్ ఆయుధాన్ని ఆయన వ్యక్తపరచారు.

"కొన్ని బాంబులు రైలుమార్గంమీద వేసినమాట నిజమే అయితే ప్రక్కనవున్న పొరపాటులు గూడా ఒకటితర్వాత ఒకటి బాంబుదాడులకు కూలిపోయాయి.

రైలుమార్గాలకు మరమ్మత్తులు చురుకుగా సాగుతున్నందువల్ల రవాణా మామూలుగా సాగుతున్నది. బాంబుదాడులకు గురిగాని పాయలు, తమ నివాస గృహాలనుండి వదలి పోవలసి వస్తున్నది అని ఆయన వ్రాశారు.

తాను వుండున్న హోటల్‌లో సమానదాడులనుండి యేలా తప్పించుకొంటారో వ్రాశారు.

బాలికల వివాహ యుక్తవయస్సు 21 సంవత్సరాలకు పెంచేయుకు కేంద్రం యోచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21

స్త్రీల విషయంలో వివాహానికి యుక్తమైన వయస్సును 21 సంవత్సరాలుగా నిర్ణయిస్తూ, చట్టంచేయాలని కేంద్రప్రభుత్వం యోచిస్తున్నది.

ఇప్పుడు అమలులోవున్న కనీసవయస్సును అనుసరించి ఈ వయోపరిమితి 16 సంవత్సరాలు.

ఈ విషయాన్ని జనవరి మొదటివారంలో జరుగనున్న కేంద్ర బడుజెట్ నియంత్రణ సమితి సమావేశంలో పరిశీలించబోతున్నారు.

సంతానోత్పత్తి విషయంలో యువతి అనేక అంశాలలోనూ వివాహ వయస్సు గూడా ఒక ప్రధాన అంశం. కనీసవయస్సును పలుసార్లు సవరించడంద్వారా బాలికల వివాహ యుక్తవయస్సును 14 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాలకు పెంచడం జరిగింది, ఇది కొంతవరకు సానుకూలంగా మంచి ఫలితాల్నే యిచ్చింది అని కుటుంబనియంత్రణ కేంద్రక సమితి డైరెక్టర్ కర్నల్ వి. యల్. రైనా చేసిన ఒక ప్రతిపాదనమీద పై సమావేశంలో ప్రధానంగా చర్చ జరుగుతుంది.

బాలికల వివాహ యుక్తవయస్సును పెంచడంద్వారా సంతానోత్పత్తిని తగ్గించవచ్చునని వివిధ జిల్లాలు అభిప్రాయపడుతున్నారు.

రాజస్థాన్‌లో కాంగ్రెసునుంచి మరొక శాసనసభ్యుని నిష్క్రమణ

జైపూర్, డిసెంబరు 29

రాజస్థాన్ కాంగ్రెస్ శాసనసభా పక్షం నుంచి మరొక సభ్యుడు శ్రీ నాథిసింగ్ రాజీనామా యివ్వడంతో ఈ అసెంబ్లీలోకాంగ్రెసు బలం 83 కి పడిపోయింది.

బకింగ్‌హామ్‌పేట టెలిగ్రాఫ్ ఆఫీసులో పని బంద్ : నిబంధనల ప్రకారం పని ఫలితంగా

విజయవాడ, డిసెంబరు 29

తమ కోర్కెల సాధనకు "నిబంధనల ప్రకారం పని" ఉద్యమాన్ని టెలిగ్రాఫిస్టులు ప్రారంభించటంతో విజయవాడ-మీదుగా పోయే టెలిగ్రామల సంఖ్య రోజుకి 5 వేలనుంచి 2½ వేలకు పడిపోయినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. బకింగ్‌హామ్‌పేట కార్యాలయంలో టెలిగ్రాములుపంపేపని బంద్ అయింది

సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు డిప్యుటేషన్

సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు (బకింగ్‌హామ్‌పేట)లో టెలిగ్రామల బుకింగ్ 400 నుంచి 250 కి పడిపోయింది.

విజయవాడకు వచ్చే టెలిగ్రాము సంఖ్య కూడా బాగా తగ్గిపోయింది. బొంబాయి కలకత్తా, ఢిల్లీ, అగ్రాం నుంచి విజయవాడకు టెలిగ్రాములు చేరటంలేదు.

ఉద్యోగుల ఆందోళనవల్ల 'టెలిగ్రాఫ్ ట్రాఫిక్'కు అంతరాయం కల్గలేదని ఉన్నతాధికారులు బుకాయిస్తున్నప్పటికీ 27 న తేదీనుంచి, హైదరాబాద్, సికింద్రాబాద్, మద్రాసునుంచి టెలిగ్రామలతో బూమూలు పోస్టులో వస్తున్నాయి.

గుంటూరులాంటి దగ్గర పట్టణాలకు ప్రత్యేక వాహనాల ద్వారా టెలిగ్రాములు పంపుతున్నారు

బకింగ్‌హామ్‌పేట కార్యాలయంలో పనిబంద్

బకింగ్‌హామ్‌పేట టెలిగ్రాఫ్ ఆఫీసులో పనిబంద్ అయ్యింది. ఇక్కడ పనిచేస్తున్న టెలిగ్రాఫిస్టులు సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసుకు పంపబడ్డారు. బకింగ్‌హామ్‌పేట ఆఫీసులో టెలిగ్రాములు బుక్ చేయకూడదని సెంట్రల్ ఆఫీసు పంపుతున్నారు. 'బకింగ్‌హామ్‌పేట కార్యాలయంలో టెలిగ్రాంలు పనిచేయడం లేదు. అంటే ఈ కార్యాలయం మూతబడి నట్లేలెక్క.

"నిబంధనల ప్రకారం పని" ప్రారంభం [illegible] విజయవాడలో రెండు టెలిగ్రాఫ్ కార్యాలయాలు పనిచేస్తున్నవని వాదన అర్థరహితమని తీసివేయబడ్డ తేలుతోంది.

విశాఖలో పని స్తంభన

విశాఖపట్టణం, డిసెంబర్ 29

విశాఖపట్టణంలోకూడా తంతిశాఖ ఉద్యోగులు 27వ తేదీనుండి నిబంధనమేరకే పనిచేస్తున్నారు.

పని చాలా రద్దీగావుంది. యీ పట్టణంలో చాలా టెలిగ్రాములు నిలిచిపోతున్నవి. లోగడ గంటకు 70 చొప్పున పంపే తంతులను ఇప్పుడు నిబంధనలమేరకు 30 చొప్పున మాత్రమే పంపుతున్నారు. మోర్స్ కోడ్‌లో గంటకు పదిహేను మాత్రమే చేస్తున్నారు.

అధికారులు చూసిన ఓవర్‌టైమ్ లాగను హాగా ఉద్యోగులు తిరస్కరించారు.

రోజుకు 4 వేల చొప్పున టెలిగ్రాములు వగలున యివ్వడం పుచ్చుకోవటం జరిగే విశాఖలో చాలా పని దిగబడివోయింది.

రోజుకు 4-5 వందల తంతులను పెసెంజెర్లద్వారా అనకాపల్లి, విజయనగరం వంటి చోట్లకు పంపుతున్నారు.

జనవరి 5 న ప్రదర్శనలు

నల్లగొండజిల్లా మెడికల్ ఎంప్లాయీస్ సంఘ నిర్ణయం

హైదరాబాదు, డిసెంబరు 29

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నల్లగొండజిల్లాశాఖ ప్రకటన వార్షికసభ జిల్లా అధ్యక్షులు శ్రీ రాఘవ రంగారావు అధ్యక్షతన జరిగింది. శ్రీ బి. ధర్మభిక్షం సహాసభను ప్రారంభోత్సవం జరిపారు.

వెంటనే 25 శాతం వేతనం తాత్కాలిక సహాయంగా నిర్ణయించాలనీ, వేతనస్కేళ్ళలో తేడాలను రద్దు చెయ్యాలనీ, కోరుతూ తీర్మానించారు. జనవరి 5 న జిల్లా అంతటా నిరసన ప్రదర్శనలు జరపాలనినిర్ణయించారు.

రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ రాజేందర్ ప్రసంగిస్తూ వేతన సంఘానికి తెలియజరచిన విపరీతకోర్కెలనుగురించి, తమకోర్కెల సాధనకు ఉద్యోగులు తమఐక్యతను కాపాడుకోవాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ రంగయ్య కన్వీనరుగా, 15 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఉద్యోగుల సంఘం అఖిలభారత నాయకుని ప్రకటన

టెలిగ్రాఫ్ ట్రాఫిక్ సర్వీసును సుస్థిరవ్యవస్థీకరించడానికి తలపెట్టిన సవరణాన్ని త్వరలోనే అమలుపరుస్తామని పి. అండ్. టి. శాఖ అధ్యక్షుని ప్రకటన ప్రజలను మోసగించేదేగాక, ఉద్యోగులకు ఆశాభంగకల్గించేదిగా వుందని అఖిలభారత టెలిగ్రాఫ్ ఉద్యోగుల సంఘం (క్లాస్-3) అధ్యక్షులు శ్రీ సి. యస్ ఆర్. ఆంజనేయులుమొన్ననొక ప్రకటనలో తెలిపాడు

టెలిగ్రాఫ్ ట్రాఫిక్ యూనియన్‌కు సంబంధించినంతమట్టుకు, 1965 లోనే మంత్రి సత్యనారాయణగారిని నిర్ణయం చేసివేశారు అని ఆయన అన్నారు.

కాని ఆ నిర్ణయం ఆవరణలోకిరాకుండా

(మిగతా 2 వ పేజీలో)

కేరళ అంతటా ప్రభుత్వోద్యోగులచే రెండు గంటలపాటు పని నిలుపుదల సమ్మె

సచివాలయోద్యోగులపై ప్రభుత్వ చ్యుతు నిరసన

తిరువనంతపురం, డిసెంబర్ 29

కేరళ వ్యాపితంగా మంత్రి కార్యాలయాల కార్యాలయాల ఉద్యోగులు ఈరోజు ఉదయం 10-15 గంటలనుండి 12 గంటలవరకు పనుల నిలుపుదల సమ్మె చేశారు. సచివాలయంలో కూడా యీ సమ్మె జరిగింది.

సచివాలయానికి చెందిన 67 మంది ఉద్యోగుల లోగడ సస్పెన్షను రద్దుచేసిన ప్రభుత్వ వర్యుకు నిరసనగా. సివిల్ యస్. జి. ఓ. సంఘాల ఐక్యకార్యాచరణ సంఘం యిచ్చిన పిలుపు మేరకు నేటి సమ్మెజరిగింది.

లావోస్‌లో ఎన్నికలు

పాథెట్‌లావో పక్షంచే బహిష్కరణ

వియంతియాన్, డిసెంబరు 29

జనవరి మొదటి తేదీన లావోస్ పార్లమెంటుకు ప్రభుత్వం ఎన్నికలు జరిపించడానికి నిశ్చయించింది.

ఈ ఎన్నికలను పాథెట్‌లావో బహిష్కరించడానికినిశ్చయించింది. లావోస్ భూభాగం బయిట నూరు పంతులు వారి ఆదేశంలోనే వుంది. ఈ ఎన్నికలు చెల్లనేరవనీ, ఆక్రమణ అనీ పాథెట్‌లావో పక్షం ఖండించింది.

మహారాష్ట్రలో విశాల ఐక్య సంఘటన

కమ్యూనిస్టుపార్టీకి 45 సీట్లు కేటాయింపు

బొంబాయి, డిసెంబరు 29

మహారాష్ట్రలో వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసును ఓడించడానికి సువిశాల ప్రాతిపదికపై వామపక్ష, ప్రజాతంత్ర ఐక్య సంఘటన సంపూర్ణ మహారాష్ట్రీ సమితి రూపంలో ఏర్పడింది.

ఈ ఐక్యసంఘటనలో చేరిన పార్టీలు ఇవి: పెజెంట్స్ అండ్ వర్కర్సు పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టి, రిపబ్లికన్ పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, లాల్‌నిషాన్, శ్రీ అత్రే నాయకత్వాన గల 'జనతా అగిడి', హిందూ మహాసభ

సంపూర్ణ మహారాష్ట్రీ సమితిని జులవర్ధనలని ముస్లింలీగ్ ప్రకటించింది. బొంబాయిలో రెండు సీట్లను సమితి ముస్లింలీగుకు కేటాయించింది.

సమితలోని వివిధ ఎజెండాకు కేటాయించిన సీట్లు వివరాలు ఇవి: పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టి - 60, భారత కమ్యూనిస్టు పార్టి - 45, రిపబ్లికన్ పార్టీ -45, సంయుక్త సోషలిస్టు పార్టి - 45, లాల్‌నిషాన్ - 3, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టి - 3, హిందూ మహాసభ - 4, జనతా అగిడి-సోషలిస్టు ఇండిపెండెంట్లు - 22.

వివర్య ప్రాంతంలోని సీట్ల పంపకం ఇంకా జరగలేదు. కనుక మొత్తంలెక్కలు

(మిగతా 2 వ పేజీలో)

ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షా ఫలితాలు

ఆంధ్రప్రదేశ్ ఎస్ ఎస్ ఎల్ సి అక్టోబరు పరీక్షా ఫలితాలు 4 వ పుటలో ప్రచురింపబడినవి-సం.

యస్. జి. ఓలు చైనా చేమరికోర్కెలు

రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘీభావం

హైదరాబాద్, డిసెంబరు 29

25 శాతం తాత్కాలిక వృతి తదితర కోర్కెల కోసం రాష్ట్ర యస్. జి. ఓలు నాగ్గిస్తున్న ఆందోళనపట్ల తమ సంఘీభావాన్ని వ్యక్తంచేస్తూ ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఉద్యోగుల యూనియన్ హైదరాబాద్ సమితి నేడిక్కడ ఒక తీర్మానం ఆమోదించింది.

ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు యీరోజులలోనే, ప్రభుత్వంలోని వేరు వేరు శాఖల్లో పనిచేస్తున్న వారు తా డోకుకోవాలని. వారు కార్మిక సంఘాలతో కలిసి ఉమ్మడి పోరాటాల్లో పాల్గొనవలసి వుంటుందనీ, యీ తీర్మానం తెలియ జేసింది.

యస్. జి. ఓ. లు ఉపాధ్యాయులు తమ సంయుక్త కార్యాచరణసంఘం నాయకత్వంపై ఒత్తిడితెచ్చి, ప్రస్తుత ఉద్యమంలోరాష్ట్రంలో 5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులందరినీ కలుపుకొని వచ్చే పద్ధతిగా ఉన్నారని. పీ కమీషన్ ఎనిమిది శ్లాబులుగా ముగింపు తెచ్చేందుకు, 24 శాతం తాత్కాలిక వృతి నాధించేందుకు ఐక్య కార్యాచరణ సంఘానికి అవసరం, అని యీ తీర్మానం పేర్కొంటోంది.

నిలోఫర్ ఆసుపత్రిలో పరిస్థితి

స్థానిక నిలోఫర్ ఆసుపత్రిలో అధికారుల మొండితనంవలితంగా అధికారులకూ, ఉద్యోగులకూ మధ్య పుంజుకోవలసిన సహకారసంబంధాలు దెబ్బతింటున్నవని సమితి ఆమోదించిన మరొక తీర్మానంలో తెలియజేసింది. ఈనెల 30 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు ఆ ఆసుపత్రిముందు నిరసన ప్రదర్శన నిర్వహించాలని కూడా సమితి తీర్మానించింది.

న్యూఢిల్లీ, డిసెంబరు 29

ఢిల్లీలో వచ్చే నెల 20 వ తేదీన '1967- ఉద్యోగ ప్రదర్శన' అనే ఒక ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. దానితో సంబంధంలో లఘుపరిశ్రమల్లో తయారయ్యే వివిధ రకాల వస్తువులను ప్రదర్శించుతారు.

రెండుమాసాలపాటు సాగే యీ ప్రదర్శనను ఎగుమతులకు బాగా ప్రోత్సాహం కల్పించగలదని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

చైనా చేమరికోర్కెలు

అణ్వస్త్ర పరీక్ష

చైనా అధికార ప్రకటన

హాంకాంగ్, డిసెంబరు 29

నిన్న జరుగనున్నదని అయినవ అణ్వస్త్ర పరీక్ష జరిగినదని చైనా యూరోజు అధికార ప్రకటన గావించింది.

పెకింగ్ రేడియో ఈ వార్తను చైనా భాషా ప్రసారంలో ప్రముఖంగా ప్రకటిస్తూ "మావో భావనకిది కొత్త విజయం" అని పేర్కొన్నది.

అమెరికా దుర్మార్గమైనదనీ వ్యతిరేకంగా వియత్నాం ప్రజలు నాగ్గిస్తున్న పోరాటానికి పరిష్కారం గొప్ప ఉత్సాహాన్ని యివ్వగలదని పేర్కొన్నది.

ప్రపంచ ప్రజల విస్తృత పోరాటాలను నిరోధించడానికి అమెరికా-సోవియట్ యూనియన్‌లు చేస్తున్న తప్పుడుపనులు బయట పెట్టగలదని చైనా రేడియో అన్నది.

అమెరికా వ్యాఖ్య

వాషింగ్టన్, డిసెంబరు 29

చైనా తన అయిదో అణ్వస్త్ర పరీక్షను నేడు జరిపినట్లు నేడిక్కడి అమెరికా అధికారవర్గాలు ప్రకటించాయి

చైనా అణ్వస్త్ర పరీక్షను గురించి ఈరోజు రాత్రి అమెరికా అణుశక్తి కమీషన్ ఒక ప్రకటన చేయగలదని అధికార వర్గాలు తెలిపాయి

చైనా తన ఐదవ అణ్వస్త్ర పరీక్షను నేడు జరిపిందని అమెరికా అణుశక్తి కమీషన్ నేడొక ప్రకటన చేసింది.

ఈ అణ్వస్త్ర పరీక్ష సిన్కియాంగ్ ప్రదేశంలో జరిపారని, ఈ అణ్వస్త్ర పరీక్షవలన కోట్ల లక్షల టన్నులు అణు ధూళి పడినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

డిసెంబర్ 31 న అనంతపురంలో అఖిల భారత వ్యవసాయక, పారిశ్రామిక ప్రదర్శనను శ్రీ సుత్రి చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఎన్నికల కార్యాలయం
తాత్కాలిక ఫోన్ 4336
విజయవాడ - 1

1966 సెప్టెంబరు పరీక్షలలో

	హాజరయినవారు	కృతార్థులు	క్లాసులు
మెట్రిక్ :	127	89	26
ప్రీయూనివర్శిటీ :	53	31	—

1967 మార్చి క్లాసులు డిసెంబరు 10 నుండి

రవి ట్యుటోరియల్ కాలేజి
రవి బాలికా కళాశాల
హాస్టలు, లేడీటీచర్ పనులు గల సంస్థ.
2, 3 లైసులు :: బ్రాడీపేట :: గుంటూరు - 2
ఫోన్లు: 817, 1112, 1515. ప్రిన్సిపాల్ పి. వి. యల్. ఎన్, M. A.

విశాలాంధ్ర
పాఠకులకు మనవి

మన పత్రికకు కావలసిన న్యూస్‌ప్రింటు వగైరా విదేశములనుండి దిగుమతి చేసుకోవలసివుండనే విషయం తమకు విదితమే. న్యూస్ ప్రింటు ధర పెరుగుటయేగాక, పత్రిక ముద్రణకు అవసరమగు ఇతర వస్తువుల ధరలుకూడ విపరీతముగా పెరుగుటవలన పత్రికలు ఆర్థికపరిస్థితులను ఎదుర్కోవలసి వస్తాంది. అందుచేత "ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీ" వారి నిర్ణయం ప్రకారం 1-1-1967 నుంచి 'విశాలాంధ్ర, అమ్మకం ధర బందా రేట్లు తప్పని సరిగా పెంచవలసి వచ్చినదని మనవిచేస్తున్నాం.

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్ట్ ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25.50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

మారిన రేటు, పేజీలు, పత్రికను ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను గుర్తించి, తమ ఆదరాభిమానాలను యథాప్రకారం కొనసాగించగలరని నమ్ముతున్నాము.

ఇట్లు
మేనేజరు
విశాలాంధ్ర

* మా వద్దను, పేజీలవద్దనున్న నిల్వ బందా మొత్తము పై రేట్ల కనుగుణంగా సవరింపబడుతుంది.

విశాలాంధ్ర

వామపక్ష సంఘటనకు మార్క్సిస్టుల విద్రోహం

కాంగ్రెసు ప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని బద్దలు చేయడానికి అవసరమైన భౌతిక పరిస్థితులన్నీ నేడేర్పడి ఉన్నాయి.

పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడేందుకు కూడా పరిస్థితులు పరిపక్వమైనాయి. కాగా ఈ పరిస్థితులనుపయోగించుకునే ప్రత్యామ్నాయ వామపక్ష సంఘటన ఏర్పడితేనే ఇది సాధ్యం. మార్క్సిస్టు పార్టీ విద్రోహ వైఖరి ఫలితంగా అట్టి ఐక్య సంఘటన పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడలేదు. రెండు సంఘటనలు ఏర్పడవలసి వచ్చింది. ఒక్క కేరళ మినహా మిగత అన్ని రాష్ట్రాలలో నూ మార్క్సిస్టుపార్టీ ఇట్టి విద్రోహ వైఖరినే అవలంబిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ఉదాహరణే తీసుకుందాం. సుమారు ఎనిమిది నెలల క్రితం ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం వామపక్ష ఐక్య సంఘటనకు పిలుపిచ్చింది. నాటి నుండి అందుకు నిరంతరాయంగా కృషి చేస్తూ వచ్చింది.

మొదట్లో అసలు ఈ ప్రతిపాదననే మార్క్సిస్టులు వ్యతిరేకించారు. తామే నిజమైన కాంగ్రెసు వ్యతిరేకులమని, ఆ విషయాన్ని ఎన్నికలలో రుజువు చేస్తామని. కమ్యూనిస్టుపార్టీకంటే తమదే బలమైన పార్టీఅని నిరూపించుకోటమే ఈ ఎన్నికలలో తమ లక్ష్యమని బహిరంగ ప్రసంగాలు చేశారు కాని, ఈ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించే ప్రధాన కర్తవ్య సాధనకై, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావాలనే ప్రజా వత్తిడి ఫలితంగా వారు తమ వైఖరిని మార్చుకుని. చర్చలకు అంగీకరించక తప్పలేదు. ఒక వైపున చర్చలకు అంగీకరిస్తూనే ఉద్దేశపూర్వకంగా తమ బలాన్ని అతిగా చెప్పుకుంటూ శక్తికిమించిన స్థానాలు కోరటంద్వారా, పదేపదే ఎన్నికల ఒప్పందాన్ని మార్క్సిస్టు పార్టీ అసాధ్యం చేస్తూ వచ్చింది

వీరు అవలంబిస్తున్న ఈ వైఖరి వెనుక ఒక దుష్టరాజకీయ విధానం ఇమిడి ఉన్నది.

తమ పెత్తనంక్రింద మాత్రమే వామపక్ష సంఘటన ఏర్పడాలి అది వీలులేనిచోట్ల అసలు వామపక్ష సంఘటనే కూడదు. ఈ అనైక్యత, ఫలితంగా కాంగ్రెసు గెలిచినా ఫరవాలేదు-ఇదే వారివైఖరి.

ఈ సూత్రాన్ని ఆ పార్టీనాయకులలో ఒకరైన ప్రమోద్‌దాస్‌గుప్తా బాహాటంగాప్రచారంలోనే పెట్టాడు "పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా వామపక్ష ప్రభుత్వం ఏర్పడటం అసాధ్యం. అసవసరం" ఇది ఆయన వాదన.

ఇందులో అసాధ్యమనే మాట అసత్యం. అనవసరమని మార్క్సిస్టులు భావిస్తున్నారనేది మాత్రం నిజం. ఏమంటే పశ్చిమ బెంగాల్లో వామపక్ష సంఘటనలో తమకు ప్రాబల్యం ఉంటుందనే నమ్మకం వారికి లేనుగనుక.

తమ ఈ విద్రోహ వైఖరిని సమర్థించుకోటానికై మార్క్సిస్టు నాయకులు వింతవాదనలు చేస్తున్నారు. ఏ పార్టీ నిఖార్సైన కాంగ్రెసు వ్యతిరేకపార్టీయో ఈ ఎన్నికలు రుజువు చేయాలనేది వారిపుడు ప్రముఖంగా ప్రచారంలో పెడుతున్న వాదన.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు సుస్థిరత్వాన్ని బద్దలు చేయడమనేది ఒకటే ప్రధాన సమస్య. ఏ ఐక్య వామపక్షపార్టీ తనకు ముంచుకు వచ్చిన సందర్భాలు జాతి చరిత్రలో అపుడపుడు ఏర్పడుతూ ఉంటాయి. 1962 నవంబరులో అట్టి పరిస్థితి ఏర్పడ్డది. సోషలిస్టుదేశమైన చైనా. తటస్థ రాజ్యమైన భారతదేశం సరిహద్దులపై దాడి చేయటంద్వారా అంతర్జాతీయ సోషలిస్టు ఉద్యమ మూల సూత్రాలకే భంగం కలిగించింది. అట్టి స్థితిలో కమ్యూనిస్టుపార్టీ నిజమైన జాతీయ ప్రయోజనాల రక్షకుడుగా ముందుకువచ్చింది ఈ పరిణామాన్ని హర్షించలేక, మార్క్సిస్టు పార్టీ తన పిడివాద అవగాహనకు అనుగుణంగా పార్టీనిచీల్చింది. తద్వారా భారత కమ్యూనిస్టు ఉద్యమానికితీవ్రమైన హానికలిగించింది

ఈ చర్యద్వారా నిరూపణ అవుతున్నది, మార్క్సిస్టుల కాంగ్రెసు వ్యతిరేకత కాదు, కార్మికోద్యమంపైనా,కమ్యూనిస్టు ఉద్యమంపైనా దాడి చేసేందుకు అభివృద్ధి నిరోధక శక్తులకు అవకాశం కల్పించే వారి వైఖరి మాత్రమే నిరూపితమైంది.

ఈ అవకాశాన్ని తీసుకునే ప్రభుత్వం మార్క్సిస్టుపార్టీ నాయకులను నిర్బంధించింది.

పిడివాద విచ్ఛిన్నకర వైఖరి ద్వారా కార్మికోద్యమానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి హాని కల్గించిన తమ గత చరిత్రనుండి గుణపాఠాలు నేర్చుకోకపోగా, అదే తమ ఘనత ఐనట్లు, నిఖార్సైన తమ కాంగ్రెసు వ్యతిరేకతకు అది ప్రత్యక్ష తార్కాణమైనట్లు, ఎన్నికలలో ఈ అంశంపైననే ప్రజలు ప్రధానంగా ఓటు చేయనున్నట్లు, మార్క్సిస్టుపార్టీ నాయకులు ప్రసంగాలు చేయటం శుద్ధ అవివేకం.

ప్రస్తుత సమస్యలనుండి ప్రజలను ఏదో ఒక విధంగా గందరగోళ పరచటానికి మాత్రమే ఈ వైఖరి తోడ్పడుతుంది. అంతేకాదు. వారుచేస్తున్న ఈ ప్రచారం, వారాశించినట్లుగాక శుద్ధివిరుద్ధ ఫలితాలు కలిగించినా ఆశ్చర్యం లేదు. అలా జరిగితే, వారు ఇతరులను నిందించి లాభంలేదు తమ మూర్ఖత్వానికి తామే విచారించవలసి వస్తుంది.

గత నాలుగేండ్లుగా వివిధ రాష్ట్రాలలోనూ, సమ్మెలు, హర్తాళ్ళు, బంద్ ఉద్యమాలు తదితర ప్రజా పోరాటాలన్నిటిలోనూ అగ్రశ్రేణిలో నిలవటమేగాక, అసలు బంద్ ఉద్యమానికి రూపకల్పన చేసింది నైతం కమ్యూనిస్టుపార్టీయేననే విషయం సువిదితం కాంగ్రెసు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా నిత్యావాహంగా పోరాడే పార్టీ కమ్యూనిస్టుపార్టీ కాగా, మాటలలో కాంగ్రెసును విమర్శిస్తూ ఆచరణలో ఆ పార్టీ విజయానికి తోడ్పడేది మార్క్సిస్టుపార్టీ అని వారు అవలంబిస్తున్న ఎన్నికల ఎత్తుగడలే నిరూపిస్తున్నవి.

మార్క్సిస్టుపార్టీ నాయకులు అవలంబిస్తున్న ఈ వైఖరి వామపక్ష ఐక్య సంఘటనకు అవరోధాలు కల్పించి, కాంగ్రెసును ఓడించాలనే లక్ష్యానికి ఆటంకాలు కలిగిస్తున్న, మాట వాస్తవం.

ఐనప్పటికీసంకుచితపిడివాదధోరణితో,కార్మికవర్గాన్ని ఏకాకినిచేసిన, చేస్తున్న, మార్క్సిస్టుపార్టీ విచ్ఛిన్నవైఖరిలోని ప్రమాదాలనుగుర్తిస్తూ, ప్రజానీకం ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను ఓడించి, కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయగలరనే మా విశ్వాసం.

పంజాబ్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టుల దోరణి

ఎన్నికల ఒప్పందానికి ఆటంకాలు

చండీఘర్, డిసెంబరు 29

పంజాబ్‌లో 35 అసెంబ్లీ స్థానాలకు కమ్యూనిస్టుపార్టీ పోటీ చేస్తుందని పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కొద్దికాలం క్రితం ప్రకటించింది ఒకానొక పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి శ్రీ తేజసింగ్ స్వతంత్ర పోటీ చేస్తారని మాత్రం ఆ ప్రకటనలో పేర్కొనబడింది అంతకు మినహా ఏ పార్లమెంటరీ నియోజకవర్గాన్ని గాని అసెంబ్లీ స్థానాన్నిగాని ఆ ప్రకటనలో ఉదహరించలేదు.

ఇతర వామపక్ష, ప్రజాతంత్ర పక్షాలతో ఎన్నికల ఒప్పందం సంపాదించుకొనడానికిగాను జరుపుతున్న కృషిని బలహీన పర్చటానికి ఎంతమాత్రం అవకాశం యివ్వరాదన్న దృష్టితో కమ్యూనిస్టుపార్టీ మొదటినుంచి కడు జాగ్రత్తగా వ్యవహరిస్తూ వచ్చింది. ఈదృష్టితోనే, అది ఏ ఇతర పార్టీ కోరడానికి వీల్లేని నియోజక వర్గాలలో స్వతంత్రం, తన అభ్యర్థుల పేర్లను ప్రకటించకుండా పూరుకొన్నది.

అయినప్పటికీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకిచెందిన శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్ అంతటి వ్యక్తి, తమపార్టీ వారసత్రిక 'లోక్ లెహర్'లో ప్రకటించిన వ్యాసంలో, ఏకపక్ష ప్రకటనద్వారా కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ఐక్యతను 'విచ్ఛిన్నపర్చింద'ని నిందించారు.

కాని, కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఎన్నికల సర్దుబాట్ల విషయం చర్చించడానికి ఇక కొద్దిరోజులలో సమావేశం కానుండగా. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తాము 27 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయదలచుకున్నట్లు బహిరంగంగా ప్రకటించారు. అంతేకాదు. తాము పోటీచేసే నియోజకవర్గాల పేర్లను, చివరకు తాము పోటీపెట్టే అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించారు. మరికొన్ని నియోజకవర్గాలలో తాము పోటీచేసే విషయం పరిశీలనలో వున్నట్లుగా కూడా వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తమ పార్టీచేసిన ఈపనిని సమర్థిస్తూ హరికిషన్‌సింగ్ సూర్జిత్ ఒక్క మాట అనలేదు. తన పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించిన 27 అసెంబ్లీ స్థానాలలో కొన్ని, తాను సూచించిన కొలబద్దలప్రకారమే, తనపార్టీకి చెందబోవన్న విషయం తెలిసి కూడా, ఆయన ఆ విషయంలో మౌనం వహించారు.

ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య సమన్వయం లోపించడం జరిగిందనడానికి ఇదొక ఉదాహరణ. ఆయనకొద్దిరోజులక్రితంఒకప్రకటన చేశారు. అవిభక్త కమ్యూనిస్టుపార్టీ సభ్యులలో ఎంతెంత మంది ఏపార్టీలోవున్నారో, ఏపార్టీలో ఎంతెంత మంది పంచాయతీలోని అభ్యర్థులు, సభ్యులు వున్నారు. అన్ని ప్రాతిపదికపై ఆ వివరాలను పరిశీలించవచ్చునని ఆయన సూచించారు.

ఏ కొలబద్దలు ప్రకారమే తమకు చెందడానికి వీల్లేని అనేక స్థానాలు తమకు చెందాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ జుకాయిస్తున్నది.

కొన్ని ఉదాహరణలు :

* రూపార్‌జిల్లాలోని నంగల్ నియోజకవర్గం విషయమే చూడండి, ఈ నియోజకవర్గంలో 40 మంది పార్టీసభ్యులు కమ్యూనిస్టుపార్టీలో వున్నారు. అయిదుగురు సభ్యులు మాత్రమే మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీలో చేరారు నలుగురైదుగురు పంచాయితీ అధ్యక్షులు కమ్యూనిస్టుపార్టీ సభ్యులుగా వున్నారు. కాని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీలో ఒక్క పంచాయితీ అధ్యక్షుడు కూడాలేడు. అయినప్పటికీ ఈ నియోజకవర్గం తమదేనని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది. ఇది హరికిషన్‌సింగ్ సూర్జిత్ సొంత నియోజకవర్గం. ఇది ఏదిగా తమకే చెందాలని వారు కోరడంలో ప్రత్యేకత ఇదే కావచ్చు. ఇక్కడ నుంచి సూర్జిత్ పోటీ చేస్తారట.

ఇలాంటి ఉదాహరణలను యింకా అనేకవాటిని పేర్కొనవచ్చు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తమకొక సూత్రం, కమ్యూనిస్టుపార్టీకి మరొక సూత్రం వర్తింపచేస్తున్నదన్నదానికి ఈఉదాహరణలు చాలు.

ఐక్య సంఘటనకు లేక ఎన్నికల ఒప్పందానికి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అనలం బిస్తున్న ఈ వైఖరే ప్రతిబంధకంగా వుంది. ఈ చిక్కులన్నీ తొలగి పోగలవని ఉభయ పార్టీలమధ్య ఒప్పందం సాధ్యం కాగలదని భారత కమ్యూనిస్టుపార్టీ అశిస్తున్నది.

అభ్యుదయ పక్షాలకు యువజనుల అండదండలు

గుంటూరు పట్టణ యువజన సంఘ కార్యవర్గ తీర్మానం

గుంటూరు, డిసెంబరు 29

గుంటూరు పట్టణ యువజనసంఘ కార్యవర్గం నిన్న యిక్కడ సమావేశమై రానున్న ఎన్నికలలో అభ్యుదయ పక్షాలను, అభ్యుదయ వాదులైన ఇండిపెండెంట్లను బలపరచి, వారివిజయానికై కృషిజరపాలనితీర్మానించింది.

సాంస్కృతిక సమస్యలను నిర్వహించి యువజనులకు మనోవికాసాన్ని కల్గించాలని కార్యవర్గం మరో తీర్మానాన్ని చేసింది.

కార్యవర్గ సమావేశానికి శ్రీ కొమ్మనేని శేషయ్య అధ్యక్షత వహించారు.

ఉక్కుఫ్యాక్టరీఆందోళనోద్యమసందర్భంగా అరెస్టయిన వారినందరినీ ప్రభుత్వం వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సమావేశం మరో తీర్మానం చేసింది. ప్రజానాయకుల విడుదలకు సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించాలని. నిర్బంధంలో వున్నవారి విడుదలను డిమాండ్ చేస్తూ కార్యదళం ముఖ్యమంత్రికి పంపాలని సమావేశం తీర్మానించింది.

ఉక్కుఫ్యాక్టరీ ఆందోళనోద్యమ సందర్భంగా పోలీసు కాల్పులలో మరణించినవారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని. విశాఖలోనేఅయిదవ ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పాలనిపోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానాలను ఆమోదించింది

పభుత్వ ఖర్చులపై శాశ్వత తనిఖీ సంఘాలు: శ్రీ మధులిమాయే సూచన

దెంగనూరు, డిసెంబర్ 27

ప్రభుత్వంచేసే ఖర్చుల్ని సవివరంగా పరిశీలించే బదులు అమెరికాలోని సెనేట్ కమిటీలవంటి శాశ్వత కమిటీల మనసేశం లోపూడా చేర్చాలని చేయదలచాలి అని యస్.యస్.పి. లోక్‌సభ గ్రూపు నాయకుడు శ్రీ మధులిమాయే నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో సూచించారు.

ప్రస్తుత పార్లమెంటరీ పద్ధతిలో ప్రభుత్వం ఖర్చులన్నింటినీ సవివరంగా పరిశీలించే అవకాశంలేదు. ఉదాహరణకు మన ప్రభుత్వం రక్షణ కోసం సాలీనా 900 కోట్ల రూపాయలు వ్యయపరుస్తున్నది. అలాంటి పెద్ద ఖర్చు మొత్తం గురించి ప్రశ్నోత్తరాలు, సావధాన తీర్మానాలద్వారా పూర్తి సమాచారం రాబట్టడంగానీ, కేవలం 3 గంటల వ్యవధి వర్చలో అమూలాగ్రమైన పరిశీలన జరపడం కానీ సాధ్యంకాదు అని లిమాయే అన్నారు.

ప్రస్తుత పార్లమెంటరీ వ్యవస్థ శాంతి భద్రతల సమస్యలకు మాత్రమే సరిమితం. సంక్షేమరాజ్యంలో పార్లమెంటరీ వ్యవస్థ పరిధి విస్తృతం కావాలి అని ఆయన అన్నారు.

తనూహించిన పార్లమెంటరీ సలహాసంఘాలు మంత్రుల ప్రచారంకోసం మాత్రమే విని యోగపడుతున్నవి అనిఆయన విమర్శించారు.

పాక్ ప్రాంతీయ జిలాల విస్తరణ

రావల్‌పిండి, డిసెంబరు 28

పాకిస్థాన్ తన ప్రాంతీయ జిలాల పరిమితిని మూడు మైళ్ళ నుండి పన్నెండు మైళ్ళకు నేడు విస్తృత పరిచింది

ఈ సందర్భంగా పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఒక ప్రకటన చేశారు.

పాకిస్థాన్‌కు అమెరికా, చైనా ఆహార సరఫరాలు

కరాచీ, డిసెంబరు 2

పాకిస్థాన్‌కు 5 లక్షల టన్నుల ఆహార పదార్థాలను సరఫరా చేయడానికి అమెరికా సమ్మతించింది. కాగా, చైనా 50వేల టన్నుల బియ్యాన్ని, 50 వేల టన్నుల గోధుమలను సరఫరా చేయడానికి అంగీకరించింది.

ఈ రెండు ఒప్పందాలపైన నేడు సంతకాలు జరిగాయి.

మహారాష్ట్రలో ఐక్యసంఘటన

(1 వ పేజీ తరువాయి)

సంబంధించిన సీట్ల పంపిణీ పట్టిక తుదిరూపం ఇదికాదు.

మహారాష్ట్ర నుంచి లోక్‌సభకు భారత కమ్యూనిస్టుపార్టీ తరపున ఏడుగురు అభ్యర్థులు పోటీ చేస్తారు. వారిలో శ్రీ ఎస్. ఏ. డాంగే, ఎస్. జి. సర్దేశాయ్, ఏకనాథ్‌భగవత్, నానా పాటిల్ మున్నగువారు కలరు.

మహారాష్ట్ర నుంచి లోక్‌సభకు సంయుక్త సోషలిస్టుపార్టీ అభ్యర్థులు శ్రీ ఎస్. ఎమ్. జోషీ, రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థులు శ్రీ గైకాడ్ కూడా పోటీచేస్తున్నారు.

ఉత్తర బొంబాయి నియోజకవర్గంనుంచి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కనుక ఇండిపెండెంటుగా పోటీచేస్తే, ఆయనను సమితి బలపర్చుతుంది. అసలు ఈ స్థానాన్ని మొదట మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి సమితి కేటాయించింది. ఆ పార్టీ తన అభ్యర్థిగా శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్‌ను నిర్ణయించింది. అయితే శ్రీ మీనన్ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే, తాము ఆయనను బలపర్చగలమని ఆ పార్టీ ప్రకటించింది.

ఈ వామపక్ష ప్రజాతంత్ర ఐక్యసంఘటనకు ప్రజాసోషలిస్టుపార్టీ దూరంగావుంది. దాని పాత్ర పూర్తిగా విచ్ఛిన్నకరంగావుంది. తన బలంతో ప్రమేయంలేకుండా పెద్ద సంఖ్యలో అభ్యర్థులను పోటీ పెడతామని ఆ పార్టీ ప్రకటించింది.

అపవిత్ర కలయిక

స్వతంత్రపార్టీ సారథ్యంలో ఏర్పడే అభివృద్ధి నిరోధక ఐక్య సంఘటనలో చేరడానికి ప్రజా సోషలిస్టుపార్టీ యత్నిస్తున్నది. ఈ అభివృద్ధి నిరోధక ఐక్య సంఘటనలోని ఇతర సమాజాల జనసంఘం, వి. సి. కాంగ్రెసుతాను చెందిన రిపబ్లికన్‌పార్టీ.

ఇది ఇలా వుండగా, కాంగ్రెసు పరిణతి విచ్ఛిత్తి పొందుతున్నది. మహారాష్ట్రప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షులు నాయక్ నింబల్కర్ తన చిన్న బృందాలతో కాంగ్రెసునుంచి వైదొలగారు. సీట్ల పంపిణీ విషయంలో ఆయన కాంగ్రెస్ నాయకత్వంతో పేచీపడ్డారు. సర్దుబాట్లు చేసుకోవాడమని ఆయన సంపూర్ణ మహారాష్ట్రవాదుల సమితి దగ్గరకు వచ్చారు.

బి. ఎస్. టి. యు. సి. మహారాష్ట్రవాదుల మాజీ అధ్యక్షులు శ్రీ వన్నసింగ్ కాంగ్రెసునుంచి రాజీనామాయిచ్చి. సంపూర్ణ మహారాష్ట్రసమితి టిక్కెట్టుపై షోలాపూర్ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు పోటీ చేస్తున్నారు.

షోలాపూర్‌కు చెందిన ప్రస్తుత పార్లమెంటుసభ్యులు శ్రీ కార్టీ తన వర్గంతో కాంగ్రెసునుంచి బయటకు వచ్చారు. తాజా మిల్లు యజమాని శ్రీ రామనికి కాంగ్రెసు టిక్కెటు యివ్వడం పట్ల ఆయన తన తీవ్ర నిరసనను వ్యక్తంచేశారు.

2 లక్షల టన్నుల పైగా అమెరికా గోధుమ కొనుగోలు

వాషింగ్‌టన్, డిశంబరు 28

210,000 టన్నుల గోధుమలను, లక్ష టన్నుల జొన్నలను భారత ప్రభుత్వం అమెరికామార్కెట్టులోతన రోజువారీ కొనుగోలు చేసింది

డిశంబరు 29, జనవరి 31 తేదీలలో ఈ సరుకును ఓడలకు ఎక్కుతారు.

వియత్నాం యుద్ధం కొన్నేండ్లపాటు కొనసాగుతుందట!

అమెరికా సైన్యాధిపతి ప్రకటన

న్యూయార్క్, డిసెంబరు 28

వియత్నాం యుద్ధం కొన్ని సంవత్సరాలపాటు కొనసాగుతుందని. 1967 సంవత్సరకాలంలో ఈ యుద్ధంలో పెద్ద మార్పు ఏమీ ఉండదని వియత్నాంలోని అమెరికా సైనిక బలగాల అధిపతి జనరల్ విలియమ్ వెస్టమోర్‌లాండ్ చెప్పాడు.

యుద్ధరంగంలో కష్ట సహిష్ణత, అమెరికా ప్రజలలో ఓర్మి అవసరమని చెప్పాడు.

త్వరలో యుద్ధం ముగిసే సూచనలు లేనంపన. వియత్నాంలోఅమెరికా జనైనికలాలను పెంచాలని సూచించాడు.

వియత్నాం యుద్ధంగురించి ఇటీవల అమెరికాలో వెలువడుతున్న ఆశావాహిత ప్రకటనలు యదార్థ పరిస్థితిని తెలుపుకున్న తర్వాత చేసినవేకావని. ఒకటి రెండు సంవత్సరాల్లో విజయం లభించినంతమాత్రాన యుద్ధం త్వరలో ముగుస్తుందనుకోవటం భ్రమ కాగలదని అన్నాడు.

వియత్నాంలో అమెరికా సైన్యాలను పెంచడం వల్ల, సైనికవ్యయాన్ని విస్తృతం చేయాలనికి వీలవుతుందనీ,దేశాంతరంలో ముందు ముందు పెద్దఎత్తు సైన్యాలను సమీకరించడం జరుగుతుందని అన్నాడు.

థైలాండ్‌దేశాంతరంలో జనసాంద్రత ఎక్కువగా వుండటం వల్ల కొన్ని దురదృష్టకర సంఘటనలు జరుగుతున్న వన్నాడు.

దక్షిణ వియత్నాంలోకి అమెరికా తన సైన్యాన్ని అధికంగా పంపిన, ఉత్తర వియత్నాం సైనికదళాలను అధికప్రమాణంలో పంపుతుందని వెస్టుమోర్‌లాండ్ అన్నాడు

రాజస్థాన్‌లో జనతా పార్టీ ఏర్పాటు

కాంగ్రెసు శాసనసభాపక్షంనుంచి మొత్తం 22 మంది సభ్యులు రాజీనామా

176 సభ్యులుగల అసెంబ్లీలో పాలకపక్షం బలం 83కు తగ్గుదల

జైపూర్, డిసెంబరు 29

రాజస్థాన్‌లో 'జనతా పార్టీ' ఏర్పడింది. దీనికి అధ్యక్షులు శ్రీ రామకరన్‌జోషి, కార్యదర్శి శ్రీ కౌలత్‌రామ్‌శరణ్.

కాంగ్రెస్ శాసనసభాపార్టీనుంచి 22 మంది శాసనసభ్యులు రాజీనామా యిచ్చారని జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ నాథురణ్‌జోషీ ప్రకటించారు.

కొత్తపార్టీ కార్యవర్గంలో 11 మంది సభ్యులున్నారు. వారిపేరు ఇవి: శ్రీయుతులు శంభూదాన్‌ఆర్యా, హరిస్వంద్ర, మోతీలాల్‌చౌదరీ, భైరన్‌సింగ్, హజారీలాల్ శర్మ, బల్వంత్‌సింగ్‌మెహతా, హరిలాల్ సింగ్, భద్రీప్రసాద్, గుర్దాన్‌బహదూర్ సింగ్ భద్రీరాయాణ్‌పాలీ, ప్రేమపతి కసుల జెనివాల్.

రామకరన్‌కోచర్ కోశాధికారిగా నియుక్తులయ్యారు.

శ్రీ రామకరణ్ జోషి పత్రికల వారితో మాట్లాడుతూ, కేంద్ర మంత్రివర్గం నుండి శ్రీ నందాను తొలగించడం, శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు టిక్కెట్టు నిరాకరించడం జట్టీ, కాంగ్రెస్‌లో గాలి ఎటు వీస్తున్నదో స్పష్టమౌతున్నదన్నారు.

రాజస్థాన్‌లో ఎవరు అధికారంలోకి వస్తారన్నది తనకు అంత ముఖ్యవిషయంకాదని, ప్రస్తుత మంత్రివర్గాన్ని అధికారంలో నుంచి కూలద్రోయడమే ముఖ్యమని ఆయన వక్కాణించారు.

రాజస్థాన్‌కాంగ్రెసు శాసనసభా పక్షంనుంచి మొత్తం 282 మంది సభ్యులు రాజీనామా ఇవ్వడంతో 176 మంది సభ్యులుగల శాసనసభలో కాంగ్రెసుబలం 195 నుంచి 83 కి పడిపోయింది.

డాక్టరు సిద్దీకికి అంతర్జాతీయ సంస్థలో పదవి

ఉస్మానియా ఆసుపత్రిలో ప్రముఖ పరిశోధకుడు

హైదరాబాద్, డిసెంబరు 28

ఉస్మానియా ఆసుపత్రికిచెందిన సుప్రసిద్ధ వైద్యుడు డాక్టర్ ఆబిద్ హసన్‌సిద్దీకీకి ఫ్లోరాయిడ్‌పై పరిశోధనలు చేస్తున్న ఒక అమెరికన్ సంస్థలో సలహాదారుగా సభ్యత్వం లభించింది.

ఆ సంస్థ అధ్యక్షుడైన గత సెప్టెంబర్‌లో డీట్రాయిట్‌లో జరిగిన ఒక విశ్వకోష్ఠిలో ఆయనపాల్గొన్నారు.

డాక్టర్ సిద్దీకి జంతువులపైనా, మానవులపైనా, మొక్కలపైనా, ఫ్లోరాయిడ్ ప్రభావం గురించి చాలా ప్రముఖమైన పరిశోధనలు చేశారు.

తెలిగ్రాఫ్ ఉద్యోగుల ఆందోళన

(1 వ పేజీ తరువాయి)

1½ సంవత్సరాలు వుండిపోవటమే విచారకర విషయమని విమర్శించారు.

ఇప్పుడు పి. అండ్ టి శాఖ అధ్యక్షులు చేసిన ప్రకటన పరోక్షంగా ఆలస్యానికి మూడన మాత్రమే. ప్రస్తుత పెత్తందారీ ప్రభుత్వ యంత్రాంగంలో "అతి త్వరలో" "త్వరలో" అన్న మాటలకు విలువ లేదని శ్రీ ఆంజనేయులు స్పష్టంచేశాడు.

రు 110-240 వేతనం స్కేలుకు రు150-300గా పునర్వ్యవస్థీకరించాలని, 20 ఏండ్లుగా టెలిగ్రాఫ్ ఉద్యోగులు చేస్తున్న డిమాండ్‌ను ఆమోదించడంలేదా, ఆ వలం బిస్తున్న మొండి వైఖరికి అసమ్మతిగానే 28 వ తేదీ అర్ధరాత్రినుంచి నిబంధనల ప్రకారం' పని చేయడాన్ని ఉద్యోగులు చేపట్టవలసి వచ్చిందనీ, యూనియన్ అధ్యక్షులు పేర్కొన్నారు. ఓవర్ సీస్ కమ్యూనికేషన్, సివిల్ ఏవియేషన్ శాఖలలో యిస్తున్న జీతాలతోపాటు తమకి కూడా వేతనాలు ఇవ్వవలసి టెలిగ్రాఫ్‌లు కోరుతున్నారని చెప్పాడు.

"విశదించి పాలించు" అనే సనాతన పద్ధతికే పి. అండ్ టి. బోర్డు అధ్యక్షులు అంటిపెట్టుకున్నట్లున్నది. కాని పి. అండ్ టి. ఉద్యోగుల జాతీయ సమాఖ్యలోని మిగత 8 సంఘాలు టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఉద్యోగుల కోర్కెలను ఆమోదించి, తమ సంఘీభావాన్ని వ్యక్తంచేసిన సంగతిని ఆయన మర్చిపోరాదని అన్నారు. "అందువల్ల విశదించి పాలించు" అనేనీతి తప్పారి విప్లవంకాకతప్పదన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

పనికానీ, వెడిపోయిన సంఘాలు, వాటి వాలు సిబ్బంది తదితర యిబ్బందుల కారణంగా వినియోగ దార్లకు పూర్తి సంతృప్తి ఉద్యోగులు కల్గించలేక పోతున్న సంగతి యదార్థం. ఎన్ని ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నా గంటకు 70 నుంచి 80 మెస్సేజీల వరకు టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఉద్యోగులు సంపుతున్నారన్న సంగతిని ఈ సందర్భంలో ప్రస్తావించక తప్పదు.

నిబంధనల ప్రకారం పని చేయడంవల్ల ప్రజలకు ఇబ్బంది కల్గుతుందని ఉద్యోగులకు తెలుసు. అయినా న్యాయమైన తమ కోర్కెలు 20 ఏండ్లుగా తీర్చని ప్రభుత్వ మొండివైఖరికి ఆవ్యమతిగా తమనిర్ణయంతీసుకోవలసివచ్చింది. ఉద్యోగుల పనివర్తిత్వాన్ని పెడగుపడ చేసే విషయంలో ప్రభుత్వం తనబరిచే వైఖరికిది మరో నిదర్శనం.

సకాలంలో ఉద్యోగుల సమ్మెయినకోర్కెలను ప్రభుత్వం ఆమోదించితే ఉద్యోగుల విశ్వాసాన్ని ప్రభుత్వం చూరగొన కల్గటంతో పాటు సరీస్ పరిస్థితి యింకా మెరుగుకావటానికి దోహదం చేస్తుంది.

టెలిగ్రాములను పోస్టుద్వారా పంపటం ద్వారా ప్రస్తుత పరిస్థితిని ఎంతో కాలం ప్రభుత్వం కొనసాగించలేదు.

వివిధ ప్రజాసంస్థలు, ప్రముఖులు ఉద్యోగుల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి ప్రభుత్వం పూనుకునే విధంగా వత్తిడి తేవలసిందిగా కోరుతున్నాను.

మహాత్మాగాంధీ బ్రతికే వుంటే...?

సిమోగా, డిశంబరు 29

మహాత్మాగాంధీయే బ్రతికి వుంటే కాంగ్రెస్ అవినీతికి పాలనకు ఆవ్యమతిగా ఆత్మహననానికో, అమరణ నిరాహార దీక్షకో పూనుకొనేవారని, యస్. యస్. పి. నాయకుడు శ్రీ మధులిమాయే నేడిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ దుష్పరిణామంగురించి తానొక గ్రంథం వ్రాయదలచానని, బహుశా అది కొన్ని వాల్యూములు కాగలదని చెప్పారు.

ప్రతిపక్ష వర్గాలమధ్య సిద్ధాంత విభేదాలు ఏమైనా, కాంగ్రెసు దుష్పరిణామను తుడుచుట్టేందుకాని అందరూ ఐక్యంగావాలని అన్నారు. ప్రతిపక్ష ఐక్యసంఘటన గనుక అధికారంలోకి వస్తే అవినీతిపరులయిన కాంగ్రెస్ మంత్రులు, నాయకులపై బహిరంగ విచారణజరపటం మొదలేయని అవుతుందని అన్నారు.

ఆర్.టి.సి.ఉద్యోగుల కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థుల అఖండ విజయం

విజయవాడ, డిసెంబరు 29

ఆర్. టి. సి. ఉద్యోగుల కోఆపరేటివ్ కన్స్యూమర్ సొసైటీకి 27వ తేదీన ఎన

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక (5)

ప్రజాసమస్యలపరిష్కారానికైప్రత్యామ్నాయకార్యక్రమం

(నిన్నటి సంచిక తరువాయి)

12. రాష్ట్రాలకు న్యాయం చేకూర్చటం; వాటికి ఇబ్బందిరాని రీతిలో ఇవ్వటం

రాష్ట్రాల మధ్య చూపబడుతున్న వివక్షతనూ, వాటికి జరుగుతున్న అన్యాయాన్ని, ప్రాంతీయ అసమానతలనూ తొలగించాలని భారత కమ్యూనిస్టుపార్టీ కోరుకున్నది. భారత యూనియన్‌లోని రాష్ట్రాలకు విస్తృతాధికారాలు ముఖ్యంగా పన్ను తదితరఆర్థిక విషయాలలో ఇవ్వాలని పార్టీకోరుతున్నది. కేంద్రప్రభుత్వాధికారాన్ని తగ్గించి, రాష్ట్రాలకు ఇబ్బంది అధికారాలు సంక్రమింప చేయుటకు వీలుగా రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూలును సవరించాలి. హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురాలకు ఇతర రాష్ట్రాలతో సమానమైన పదవిని ఇవ్వాలి.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ప్రజాస్వామిక విధానానికి అత్యవసరమని ఏనాడో కాంగ్రెసు అంగీకరించినప్పటికీ దోపిడీవర్గాల ఆదేశంపై ఈ సూత్రాన్ని కొంతకాలం ఉల్లంఘించింది. కానిఎట్టకేలకిది కార్యరూపం ధరించింది. కాని, ప్రజల ఏలీలేయడానికై ఇప్పటికీ రాష్ట్రాలమధ్య తగాదాలకూ, సంపూర్ణకూదారితీసే కొన్నిసమస్యలను అపరిష్కృతంగానే ఉంచింది. రాష్ట్రాల సరిహద్దు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించు కోవాలి. బ్రిటిష్‌వారు తమ పాలనా సౌలభ్యం కొరకు ఏర్పరచిన జిల్లాలు, తాలూకాల ప్రాతిపదిక మీద కాకుండా గ్రామ ప్రాతిపదిక మీద పరిశీలన జరిపి, భాష సాంస్కృతిక, భౌగోళిక సూత్రాలను బట్టి ఇట్టి వివాదాలను పరిష్కరించుకోవాలి.

ఈ ప్రాతిపదిక మీదనే పంజాబుకు, జరిగిన అన్యాయాన్ని తొలగించాలి. పంజాబుకు హర్యానాకు మధ్య సాగులతున్న వివాదాన్ని పరిష్కరించాలి. ప్రధాన సమస్యలనుండి ప్రజల దృష్టిని మళ్ళించుటకే చండీఘర్ సమస్యను ఇంకా త్రిశంకు స్వర్గంలో ఎటూకాకుండా వుంచారు.

ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నట్లు, హర్యానాను, ఢిల్లీని, వీటితో భాష, సాంస్కృతిక సారూప్యత వున్న ఇతర ప్రాంతాలను కలిపి, ఢిల్లీ రాజధానిగా, ఒకే రాష్ట్రంగా ఏర్పాటు చేయాలి.

అన్నిరాష్ట్రాలు ప్రాంతాలు సమంగా అభివృద్ధి చెందాలని భారత కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. పారిశ్రామికాభివృద్ధి లోఉన్నప్రస్తుత వ్యత్యాసాలను తొలగించుటకై, సమగ్రమైనప్రణాళికను రూపొందించాలి; వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక సహాయాన్నిస్తూ అందజేసి, వాటి అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధను ప్రదర్శించాలి కొన్ని ప్రాంతాలలో పెట్టుబడులను, పరిశ్రమలను కేంద్రీకరించిన బ్రిటిష్‌వారి ఎధానాన్నిరుత్త పెట్టుబడిదారుల లాభతృష్ణను తీర్చుటకై అలాగే కొనసాగిస్తున్నారు. అందుచేత ఈ స్థితిని తక్షణం తొలగించాలి. ఆర్థిక అసమానతలను త్వరితగతిని అధిగమించడం అవసరం.

13. అభివృద్ధిలో హెచ్చు తగ్గులు

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పేరుతో ఆయా రాష్ట్రాల పరిపాలనా వ్యవహారాలకు ఆయా ప్రాంతీయ భాషలను ఉపయోగించడం ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణమైన హక్కులు. ఇవి దేశ సమైక్యతకూ, దేశ ప్రజలంతా ఒకే కుటుంబంవలె కలసి మనటానికి సహాయపడుతాయి. కాని ఇవేవీ కాంగ్రెసుపార్టీలో ప్రబలిన ముఠా తగాదాల కోసం, పారిశ్రామికాభివృద్ధిలో వెనుకబాటు తనాన్నితొలగించు కోవాలనే రాష్ట్రాల న్యాయమైన కోరికను వక్రీకరించి దాన్ని స్వార్థానికి వాడుకొన్నారు. మరోవైపు పెట్టుబడిదారీ అభివృద్ధిలో అనివార్యమైన ఈ ప్రాంతీయ వ్యత్యాసాలను ప్రజాస్వామిక ప్లానింగుద్వారా తొలగించే శక్తి కాంగ్రెసుకు లేదు. అందుచేత అభివృద్ధి ప్రణాళిక నిధులలో అధికవాటా తమకు రావాలంటే తమకు రావాలని రాష్ట్రాలమధ్య వివాదాలు ప్రారంభమైనాయి. పరిశ్రమలలో, పెట్టుబడిదారుల పెట్టుబడులలో అత్యధిక భాగము, ప్రణాళికలనబడేవాటి నిర్వహణా కాలంలోకూడా, బొంబాయి, కలకత్తాలకు లభించాయి. (ఇది ఈ నగరాలకు, కార్మికులకు అనేక క్లిష్టసమస్యలు తెచ్చిపెట్టాయి కూడా) అందుచేత పరిశ్రమల స్థాపన పెట్టుబడుల విషయంలో ప్రస్తుత విధానాలు మారాలని ఇతర ప్రాంతాలవారు కోరడం సహజమే

ఇట్టి మార్పును భారత కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. ఇట్టి ప్రాంతీయ అసమానతలను తగించటానికీ, అధిగమించటానికీ, పారిశ్రామికంగా వెనుకబడివున్న రాష్ట్రాలూ ప్రాంతాలు అభివృద్ధిచెందటానికి తగిన చర్యలు తీసుకోవాలనికూడా పార్టీ కోరుతున్నది.

14 గిరిజన సమస్యలు

భారతదేశంలో అనేక గిరిజన నివాసాలున్నాయి అవి వివిధ పరిణామదశల్లో ఉన్నాయి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థా, కాంగ్రెస్‌పార్టీ పరిపాలనా, వీరి పురాతన సాంఘిక వ్యవస్థ స్థానే దీనికన్నా మెరుగైన వ్యవస్థను - కనీసం దేశంలోని ఇతర ప్రాంతాలలో వున్నటువంటి దానినైనా ఇవ్వకుండా పాత వ్యవస్థను కూలద్రోసింది. వీరిభూములో, అడవుల్లో చాలా భాగాన్ని బడ్డీ వ్యాపారులు కాజేశారు. అటవీ శాఖ నిబంధనలు, ఇతర చట్టాలు వంశ పారంపర్యంగా వీరనుభవిస్తున్న హక్కులను తొలగించివేశాయి. గిరిజన సంక్షేమంకొరకు కేటాయించిన కొద్దిపాటి నిధులుకూడా సక్రమంగా వినియోగం కాకపోవటమో, అసలే ఖర్చుచేయబడక పోవడమో జరుగుతున్నది. గిరిజన ప్రాంతాలలో విద్యా, వైద్యం, తదితర సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అతి హీనస్థితిలో ఉన్నాయి, వారి భాషలు, సాహిత్యాలు అణచివేయబడ్డాయి. వారి రాజకీయ, సాంఘిక వ్యవస్థమొదల వివక్షత ప్రదర్శించబడుతున్నది. అవి విచ్ఛిన్నం చేయబడి, అణచివేయబడుతున్నాయి. అందుచేతనే నాగా, మిజో, గోండ్ తదితర గిరిజన ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు. ఈ తిరుగుబాట్లను అయుధాలతో అణచటానికి ప్రభుత్వం పూనుకొన్నది.

సైన్యాన్ని పంపిఅణచటంవల, పోలీసు జులుం వల్ల, గిరిజన సమస్యలు పరిష్కారంకావనీ, అవసరమైనచోట్ల ఆయా ప్రాంతాలనుబట్టి వాటి విస్తీర్ణాన్ని బట్టి స్వయం పరిపాలక రాష్ట్రాలను నిర్మించడమో ప్రాంతీయ స్వయం పరిపాలనాధికారాల నివ్వడమో పరిష్కార మార్గమని భారత కమ్యూనిస్టు ఎల్లప్పుడూ విశ్వసిస్తున్నది.

గిరిజనులు నివసించే ప్రాంతాలను, అచ్చట నివసించే ప్రజల ప్రత్యేక లక్షణాలు భాషా, సంస్కృతులనుబట్టి, ఆ ప్రాంత విస్తీర్ణాన్ని బట్టి ప్రత్యేక రాష్ట్రాలుగానో, స్వయం పాలిత ప్రాంతాలుగానో ఏర్పాటు చేయాలి. వీరి భాషకూ, ఆచారాలకూ, సంస్కృతిక పూర్తి రక్షణ కల్పించాలి. ఇతరులు కాజేసిన వారి భూములను తిరిగి వారికి అప్పగించాలి అడవులలో వీరు వంశ పారంపర్యంగా అనుభవిస్తువస్తున్న హక్కులను పునరుద్ధరించాలి, ఉద్యోగాలు, విద్య, మొదలగు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి. వారి సంస్కృతిని కార్యక్రమాలు, వారే ప్రజాస్వామిక పద్ధతిపై ఎన్నుకొన్న సంస్థలద్వారా సాగాలి.

15. భాషలు

హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టడమనేది క్రమక్రమంగాను, హిందీ భాషేతర రాష్ట్రాల అంగీకారంతోనూ మాత్రమే జరగాలి. విశ్వవిద్యాలయాలతోసహా అన్ని స్థాయిలలోను విద్యాబోధ చేయడంతోపాటు రాష్ట్రాలలో అన్ని పనులకు ప్రాంతీయ మాతృభాషను ఉపయోగించటానికై వాటిని అభివృద్ధి చేసి ప్రోత్సహించాలి.

16. ముస్లింలు, ఇతర అల్పసంఖ్యాక ప్రజలు

సంఖ్యనుబట్టి దేశజనాభాలో ముస్లింలుది ద్వితీయ స్థానం. జాతీయ జీవనంలో వీరికి ప్రత్యేక స్థానం ఉన్నది. వారి ప్రత్యేక సంస్కృతికీ, సాంఘిక మత హక్కులకు పూర్తి రక్షణను గ్యారంటీ చేయాలి. అల్ప సంఖ్యాకులపట్ల వైఖరే మతాతీత ప్రజాస్వామ్య వ్యవస్థకు గీటురాయి. దురదృష్టవశాత్తూ దేశంలోని అధిక సంఖ్యాక వర్గాలకు చెందిన అభివృద్ధి నిరోధక, ఛాందస మత దురహంకారులు ముస్లింలను రెండవ తరగతి పౌరులుగా చేయాలని ప్రయత్నిస్తున్నారు. తీవ్రంగా పోరాడి, ఇట్టి శక్తులను వేరు చేయాలి. దేశ మతరహిత తత్వానికి ముప్పు రాకుండా చూడడం, ముస్లింలు, ఇతర మైనారిటీమతాలకు చెందిన ప్రజలకు వారి సంస్కృతి, భాష, మత విద్యాసౌరక్షణ కల్పించడం అధిక సంఖ్యాకులుగా వున్న హిందువులధర్మం, వారి ఆసక్తి, ప్రాణానికి చట్టరీత్యానేకాక ఆచరణలోకూడా రక్షణ కల్పించాలి. ప్రభుత్వోద్యోగాలివ్వటంలోగాని, ఇతర వ్యాపారాది రంగాలలో ఉద్యోగాలివ్వడంలోగాని, విద్య, సాంస్కృతిక విషయాలలోగాని వారిమెదల వివిధరూపాలలో పదర్శింపబడే వివక్షత అంతం కావాలి, మెజారిటీ ప్రజలమెదల ద్వేషాన్ని, అపోహలనుపురికొల్పే పాఠ్యగ్రంథాలను, విద్యాకోర్సులను తొలగించాలి; విద్యా వ్యవస్థను పూర్తిగా మతాతీతంగా చేయాలి.

ఉత్తర భారతంలో ముస్లింలలో చాలామంది ఉర్దూ మాట్లాడతారు. అందుచేత ఉత్తర ప్రదేశ్, బీహారు, మధ్య ప్రదేశ్, ఢిల్లీ, మొదలగు రాష్ట్రాలలో ఆ భాషకు సముచిత స్థానాన్ని కల్పించాలి. ఉన్నత విద్యతోసహా, విద్యనంతా మాతృభాషలో నేర్చుకోవటానికి తగిన సదుపాయాలను ఉరుదు మాట్లాడే పిల్లలకు కల్పించాలి. ఇట్టి రాష్ట్రాలలోనూ, ప్రాంతాలలోనూ, ప్రభుత్వ వ్యవహారాలలో (హిందీకి ప్రథమ స్థానం ఉంటుంది) ఉరుదును రెండవ భాషగా వాడటానికి అనుమతించాలి.

మైనారిటీ మతాలవారి కోర్కెలను ప్రభుత్వం సత్వరం పరిశీలించి పరిష్కరించడానికై మైనారిటీ ప్రజల బోర్డులను, ప్రత్యేక కమిటీలను రాష్ట్రస్థాయిలో ఏర్పరచాలి.

మతదురహంకారం మనప్రజాస్వామికానికి స్వాతంత్ర్యానికీఅభ్యుదయానికీచాలా ప్రమాదకారి. అందుచేతదాన్నిసర్వాంగీణంగాఅణచివేయాలి. మెజారిటీ, మైనారిటీ మతాల ప్రజలకు సమానహక్కులు ఇవ్వాలి. భారతదేశంలో మెజారిటీ, మైనారిటీ మతాలవారు ఒకే భారత జాతిలోని అవిభాజ్యమైన అంగాలుగా అభివృద్ధి చెందడానికి తగిన అవకాశాలను సృష్టించాలి.

17. షెడ్యూలు కులాలు

షెడ్యూలు కులాలుగా అధికార పరిభాషలో వ్యవహరించబడుతున్న ప్రజలు పెద్దసంఖ్యలో ఉన్నారు; వీరు ఉద్యోగాలలోనూ, వ్యాపారం, విద్య, రాజకీయ, సాంఘిక రంగాలలోనూ పలురకాల అవమానాలకు గురౌతున్నారు. అస్పృశ్యతా నివారణ చట్టాలున్నాయి; కాంగ్రెసు నాయకులు అస్పృశ్యతకు వ్యతిరేకంగానే మాట్లాడతారు, కాని, వెనుకటంత దారుణరూపంలో కాకపోయినా, నిత్యజీవితంలో అస్పృశ్యత పాటించబడుతూనే ఉంది. పట్టణాలలోనూ, కర్మాగారాలలోనూ ఇది తక్కువగానే ఉంది. కాని గ్రామాలలో గా బలంగా ఉన్నది.

షెడ్యూలుకులాలవారని పిలువబడే వారిలో, లక్షలాదిమంది బౌద్ధ మతాన్ని స్వీకరించారు, చాలా ప్రాంతాలలో వీరు షెడ్యూలు కులాలకిచ్చే ప్రత్యేక సదుపాయాలు కావాలని కోరడంలేదు. అట్లని, జీవితం, పని, విద్య, ఉద్యోగవసతులు మొదలగువాటిలో వెనుకబడిన స్థితిని అధిగమించడానికై వీరికి ప్రభుత్వం సహాయం చేయనవసరం లేదనుకోరాదు;

18. కులతత్వమూ - వర్గఐక్యత

సమాజంలోఉన్న కులతత్వాన్ని రూపు మాపడానికి తీవ్రమైన సైద్ధాంతిక ప్రచార ఉద్యమాన్ని, ప్రజలను ప్రజుద్ధులను చైతన్యపరిచి కొనసాగించటం అవసరమని భారత కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నది.

ముఖ్యంగా కార్మికవర్గంలో ఈ కులతత్వాన్ని రూపుమాప వలసిన బాధ్యత ప్రధానంగా అభ్యుదయ కాముక, సోషలిస్టు శక్తులపై ఉన్నది. కులతత్వ అవశేషాలు ప్రజా స్వామ్యం, సమానత, సోషలిజంగల భావి సమాజానికి సృష్టికర్తలైన కార్మికవర్గ సంఘీభావానికి ప్రతిబంధకాలుగా వుంటాయి.

19. రాజ్యాంగ యంత్రాన్ని శుద్ధిచేయడం

అత్యవసరమైన ప్రజాస్వామిక సంస్కరణలు సత్వరం అమలు జరుగటానికి ముందు ప్రభుత్వ పాలనా యంత్రాన్ని సంపూర్తిగా శుద్ధిచేసి, పునర్వ్యవస్థీకరించాలి.

ఈదృష్టితో పార్లమెంటరీ వ్యవస్థను సామాన్య జనావళి ప్రజాస్వామిక వాంఛలకు, ఆశయాలకు దగ్గరగా తీసుకురావడంద్వారా రాజ్యాంగ సంబంధమైన అన్ని రంగాలలో ప్రజాస్వామికాన్ని విస్తరింప చేయటం ద్వారా పార్లమెంటరీ వవ్యస్థ స్వరూప స్వభావాలను పటుతరం చేయాలి.

దీనికనుగుణంగా రాష్ట్రపతి అత్యవసర అధికారాలను తొలగించాలి; రాష్ట్రప్రభుత్వం, శాసనసభ విశ్వాసాన్ని పొందగలిగినంత కాలమూ, దానిని తొలగించే అధికారం రాష్ట్రపతికి ఉండకూడదు.

దేశంమీద దురాక్రమణ జరిగిన సందర్భాలలో అత్యవసర పరిస్థితిని ప్రకటించే అధికారం ఒక్క పార్లమెంటుకు మాత్రమే ఉండాలి, యుద్ధ పరిస్థితులంతరించగానే దానిని ఎత్తివేయాలి. భారత రిపబ్లిక్ అధ్యక్షుడు కేవలం రాజ్యాంగబద్ధ అధిపతి మాత్రమే అనీ ఆయన విధులన్నీ పార్లమెంటు సర్వం సహాధికారానికి లోబడి ఉండాలని స్పష్టంగా సందేహానికి తావులేకుండా రాజ్యాంగంలో పొందు పరచాలి,

అనవసర ఖర్చుకు కారణమై, అజాగళ స్తనంగా జీవిగా తయారైన గవర్నరు పదవిని రద్దు చేయాలి. పటాటోపంతోకూడినఅధికారఉత్సవాలు బ్రిటిష్‌వారినుండీ, ఫ్యూడల్ ఆచారాలనుండీ సంక్రమించిన సంప్రదాయాలు. వీటికి స్వస్తిచెప్పి అధికార విధులకు సంబంధించిన కార్యక్రమాలను నిరాడంబరంగా, హుందాగా జరపాలి.

అపరిమిత ఖర్చుకు, అత్యాడంబరానికి కారణమైన రాజ్యసభ, శాసన మండలులను రద్దుచేయాలి. వాటిస్థానే అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాలలోనూ వివిధ పార్టీల ప్రతినిధులతో స్థాయీ సంఘాలను ఏర్పాటు చేయాలి. పాలసీలు రూపొందించుడకూ, వాటి ఆచరణను పర్యవేక్షణ చేయుటకూ వాటికి చట్టరీత్యా అధికారాలుండాలి,

మైనారిటీ ఓట్లతో ఏకక్ష పార్టీ గుత్తాధికారాన్ని చలాయించేపద్ధతికిశాశ్వతంగా స్వస్తిచెప్పి, ఎన్నుకొనబడిన సంస్థలలో ప్రజాభిప్రాయం ప్రతిబింబించేటట్లు చేయుటకు వీలుగా, అన్ని రకాల ఎన్నికలను దామాషా ప్రాతినిధ్యపద్ధతిన నిర్వహించే విధానాన్ని ప్రవేశపెట్టాలి తామెన్నుకొనేవారిమీద ఓటర్లకు అధికారం వుండేందుకు. ఎన్నికయిన వారు ఓటర్లకు బాధ్యులుగా వుండేందుకు వీలుగా పార్లమెంటుసభ్యులను శాసనసభ్యులను అవసరమని భావించితే తిరిగి వెనుకకు రప్పించే అధికారం ఓటర్లకుండాలి.

ఉద్యోగ నియామకాలు ప్రమోషన్లు మొదలగు అన్ని విషయాలలోనూ న్యాయసంస్థలను, కార్యనిర్వాహక యంత్రాంగంనుండి వేరు చేయాలి.

బ్రిటిషువారి కర్రీగుడుపులు ఇంకా ఉద్యోగాల్లోవున్న ఐ. సి. యస్. ఆఫీసర్లకు వెంటనే పెన్షన్ ఇచ్చి పంపివేయాలి.

వీరిలో విధి నిర్వహణలో దేశభక్తినీ, ప్రజాస్వామిక ధోరణిని ప్రదర్శించిన వారికి, వారి శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకోవటానికి వీలుగా తగిన పదవు లివ్వాలి.

ప్రజల మీద దురాగతాలు జరిపిన వారినీ, నమ్మెలు విచ్ఛిత్తివంటి కార్యకలాపాలలో పాల్గొన్నవారినీ శిక్షించాలి. పోలీసుశాఖను ప్రజాస్వామిక పద్ధతులపై పూర్తిగా పునర్నిర్మించాలి. క్రమశిక్షణ, అధికార విధుల నిర్వహణా పనులకు అనుగుణంగా మామూలు పోలీసులకు ఇతర ప్రభుత్వోద్యోగులకు ప్రజాస్వామిక హక్కు లివ్వాలి.

నిరుద్యోగానికి తావివ్వకుండా, తలబడువు ప్రభుత్వ యంత్రాంగాన్ని బాగా కుదించాలి. పైఉద్యోగుల వేతనాలు దాదాపు వేయి రూపాయలకు తగ్గించాలి.

ప్రజలను యథేచ్ఛగా వలసలుపెడుతున్న అధికార జాప్యాన్ని తొలగించడానికై పరిపాలనా వ్యవస్థను పునర్నిర్మించాలి.

లంచగొండితనాన్ని, ముఖ్యంగామంత్రుల, ఉన్నతాధికారుల స్థాయిలోవున్న అవినీతిని నిర్మూలించడానికి గట్టిచర్యలు తీసికోవాలి. ప్రభుత్వ పదవులు నిర్వహించేవారంతా విధిగా తమ ఆదాయాలను ప్రకటించాలి. మంత్రులమీద, ఉన్నతాధికారులమీద వచ్చిన అవినీతి ఆరోపణలను విచారించుటకు ఉన్నతాధికారులుగల కమిషన్లను నియమించాలి. నేరం రుజువైన వారిని బహిరంగంగా విచారించి తీవ్రమైన శిక్షలు విధించాలి.

రాజ్యాంగం గ్యారంటీ చేస్తున్న ప్రాథమిక స్వత్వాల నన్నిటినీ అమలు జరపాలి. వీటికి వ్యతిరేకమైన దేశరక్షణ చట్టం, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం మొదలగు వాటిని రద్దుచేయాలి.

ప్రజల ప్రజాస్వామిక ఉద్యమాలను అణచుటకు సైన్యాన్ని వినియోగించే ప్రభుత్వహక్కును తక్షణమేఉపసంహరించాలి పోలీసుకాల్పుల మీద విధిగా బహిరంగ విచారణ జరిపి, కాల్పుల్లో చనిపోయిన వారికి నష్టపరిహారాన్ని చెల్లించాలి.

పోలీసు వ్యవస్థను పరిష్కరించి, దానిని ప్రజలెన్నుకొన్న స్థానిక సంస్థలకు అప్పగించాలి. బ్రిటిష్‌వారు రూపొందించిన పోలీసు నిబంధనావళిని ప్రజాస్వామిక ప్రమాణాలకు అనుగుణంగా మార్పు చేయాలి. రాజకీయ కారణాలకు వ్యక్తులను వేధించే పద్ధతికి స్వస్తి చెప్పాలి రహస్య పోలీసుల అధికారాలను బాగా తగ్గించాలి.

దీర్ఘకాలిక శిక్షలకు గురియై చాలా సంవత్సరాలుగా జైళ్ళలో మ్రగ్గుతున్న రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలి; రాజకీయవాదులపై అమలుజరుగని వారంట్లనూ, నడుస్తున్న కేసులను ఉపసంహరించాలి. కాకలుదీరిన ప్రజా నాయకులపై రాజకీయ కారణాలకై కక్ష సాధించే విధానం అంతంకావాలి.

20. విద్య

కాంగ్రెసు పాలన పందొమ్మిదేండ్లు సాగిన తర్వాతకూడాఅది వర్తమాన దేశ అవసరాలకు తగినట్లుగా విద్యా వ్యవస్థను మార్చివేసి పునర్వ్యవస్థీకరించలేదు; కళాశాలల్లో చేరగోరే విద్యార్థులందరకూ ప్రవేశం ఉండేలా మన వైద్య, సాంకేతిక విద్యాలయాలు పెరుగలేదు. ఇందువల్ల సీటుకు పెద్ద పెద్ద మొత్తాలు రుసుం క్రింద చెల్లించవలసిన స్థితు లేర్పడ్డాయి. ఇట్టి విద్యాలయాలలో భాగ్యవంతులకు మాత్రమే సీట్లు లభిస్తాయి. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు కూడా రెకమెండేషన్లు తెచ్చుకొంటే తప్ప సీట్లు లభించే స్థితిలేదు. సామాన్యులకు అందుబాటులో లేనంత స్థాయికి విద్యాలయాల ఫీజులు, పాఠ్యపుస్తకాల ఖరీదులు పెరిగిపోయాయి. ఎలాగో ఉన్నత విద్యను పూర్తిచేయగల అదృష్టవంతులకు ఉద్యోగాలు దొరకటంలేదు; ఎలా బ్రతకాలో తెలియటం లేదు.

ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా విద్యార్థులు తిరుగబడినప్పుడు, అధికారపార్టీ పోలీసు దమన కాండతో వారిని అణచడానికి ప్రయత్నిస్తూ ఉంది. విద్యాలయాధినేతలకు పోలీసు అధికారాలుకూడా ఇవ్వాలని యోచిస్తున్నది. విద్యాలయాల పవిత్రతను, ఉపాధ్యాయుల, విద్యార్థుల గౌరవాన్ని భంగపరుస్తూ, పోలీసుల పైరవీహారానికి సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చింది.

అందుచేత భారత కమ్యూనిస్టుపార్టీ దిగువ కార్యక్రమాన్ని అమలుజరపాలని కోరుతున్నది:

- బాల బాలికలకు, సెకెండరీ స్థాయివరకూ ఉచిత నిర్బంధ విద్య గరపాలి.
- ఆధునిక పారిశ్రామిక దేశానికి తగినట్లు మన విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలి; విద్యాభ్యాసానికయ్యే వ్యయాన్ని తగ్గించాలి.
- పారిశ్రామిక, సాంకేతిక కోర్సులలో కార్మికుల తర్ఫీదుకున్న అవకాశాలను పెంచాలి.
- విద్యార్థులకు, ఉపాధ్యాయుల విద్యా సంబంధమైన హక్కులను ప్రజాస్వామిక హక్కులను గ్యారెంటీచేయాలి; విశ్వవిద్యాలయ ఆవరణలోనికి పోలీసుల ప్రవేశాన్ని నిషేధించాలి. విద్యాలయాల పవిత్రతను కాపాడాలి.
- విద్యాసంస్థలు స్వయం ప్రతిపత్తిని గౌరవించాలి; వీటిలో ప్రభుత్వ జోక్యాన్ని నిషేధించాలి;
- అన్ని స్థాయిలలోనూ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తగిన వేతనాలివ్వాలి;
- పాఠ్యగ్రంథాలకూ, ఇతర విద్యాపరికరాలను స్పష్టంగా ప్రభుత్వీకరించి అవి పౌరులకు లభించేటట్లు చూడాలి;
- కనీస వైద్య వసతులు, ఆటలు, వ్యాయామ సదుపాయాలు విద్యార్థులందరికీ అందేట్లు చూడాలి.

21. మహిళలు

పెట్టుబడిదారీ పరిపాలనవలా ఫ్యూడల్ సాంప్రదాయాలవల్లాఅణగారిన మహిళలకాన్ని విముక్తిచేయడానికై ఆస్తి, వారసత్వ హక్కులతోసహా, జాతీయజీవనంలోని ప్రతి రంగంలోనూ, మహిళలకు పురుషులతో సమానహక్కులను ఇవ్వాలి.

- పనిచేసే మహిళలకు ప్రసూతి సౌకర్యాలు, క్రెచీలు తదితర సదుపాయాలూ కలుగచేయాలి,
- సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలి.
- ఉన్నత, సాంకేతిక విద్యతోసహా యావత్ విద్యారంగంలోమహిళలకు ప్రత్యేక సదుపాయాలు కలిగించాలి.

22. పశుసంరక్షణ

వ్యవసాయాన్ని, పశు సంపదను పెంపొందించడానికై "పశుజాతుల సంరక్షణకూ వాటి ఇతోధికాభివృద్ధికీ ఆవులను, దూడలను, పాడి పశువులను, కాడి పశువులను ఎవరు చంపకుండా నిషేధించేంత" ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగ చట్టంలోని 48 వ సూత్రం నిర్దేశిస్తున్నది.

దేశ వ్యవసాయ - ఆర్థిక సంపదలో భాగంగా మేలురకం పశుజాతులను అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. ఇందుకై పశుజాతుల రక్షణకే కాక పశు పోషణకు వాటి అభివృద్ధికీ అధునాతన, శాస్త్రీయ పద్ధతులను ప్రభుత్వ సహాయంతో అనుసరించాలని పార్టీ కోరుతున్నది.

కాని అదే సమయంలో ఎట్టి వివక్షతా చూపకుండా దేశమంతటా పశువధను నిషేధించాలన్నకొర్కె అశాస్త్రీయమూ, హానికరమూ కనుక, భారత కమ్యూనిస్టుపార్టీ దానిని బలపరచజాలదు.

గోవధ నిషేధంకొరకు ప్రస్తుతం ఆందోళన సాగుబడుతున్న పద్ధతి, మనది పలు మతాలవారు నివసించే మతాతీతరాజ్య మనే భావనకే విరుద్ధం. ఈ ఆందోళన ఉన్మాద అసహన వాతావరణాన్ని సృష్టించి, మైనారిటీ మతాలవారైన ముస్లింలు, క్రిస్టియన్లు తదితరుల మతాభిమానాన్ని, సాంఘికాచారాలను అవహేళన పాలుచేసి, ప్రజాతంత్ర భావాలుగల ప్రజల ఐక్యతను భగ్నం చేస్తుంది. పైగా సామ్రాజ్యవాదులు, అభివృద్ధి విరోధక శక్తులు కాంగ్రెసుమీద ప్రజలలో రేగిన విద్వేషాన్ని విచ్ఛిన్నకరమైన ప్రక్కదారులు పట్టించటానికి ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనకు వినియోగించు కొంటున్నారు. ఈ కుట్రలో పడిపోవద్దని ప్రజలను భారతకమ్యూనిస్టుపార్టీ హెచ్చరిస్తున్నది. (సశేషం)

రాజమండ్రిలో కమ్యూనిస్టు ఎన్నికల కార్యాలయారంభం

రు. 705 విరాళాలకు వాగ్దానం కూడా

రాజమండ్రి, డిసెంబరు 23

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టుసమితి ఎన్నికల కార్యాలయానికి మొన్న ఆదివారం పట్టణ టీస్టాల్స్ ఓనర్స్ ఎసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రంగి వెంకట్రావు అధ్యక్షతను ప్రారంభోత్సవం జరిగింది.

పట్టణ పౌరక సుమస్తాల సంఘాధ్యక్షులు శ్రీ మోటుపల్లి శ్రీరామమూర్తి లాంఛనంగా కార్యాలయాన్ని ప్రారంభిస్తూ, ప్రతిబక్కరూ నిర్విరామకృషి జరిపి రాజమండ్రి నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరిని అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కమ్యూనిస్టుపార్టీ విజయానికి సమైక్యంగా క్రమశిక్షణతో కృషి చేయాలన్నారు.

ఈ సందర్భంలో శ్రీ చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ టీస్టాల్స్ ఓనర్స్ ఎసోసియేషన్ వారు రు. 300/- లు. శ్రీ పెండా హనుమంతరావు రు 201/- లు. శ్రీ కొరళ్ళ శ్రీరాములు రు. 116. శ్రీ గంగుల చిన కోటయ్య రు. 59/-. శ్రీ గర్లంక సుబ్బారాజు రు. 25/-. శ్రీ నీలం నాగేశ్వరరావు 5/. ఎన్నికల నిధిని ప్రకటించారు. చివరి ఇదరూ వెంటనే నగదు ఇచ్చివేశారు.

శ్రీ పెండా హనుమంతరావు ఈ సందర్భంలో వచ్చినవారికి తేనీటి విందు చేశారు.

ఈ ఎన్నికలకార్యాలయం స్థానికప్రభుత్వ ట్రైనింగ్ కళాశాల తూర్పుగేటుకు ఎదురుగా టీ స్టాల్స్ ఓనర్లఎసోసియేషన్‌వారి ఆఫీసులో ఏర్పాటు చేయబడింది. కార్యాలయం అన్ని ఖర్చులూ భరించి ఎన్నికల సందర్భంలో ఉచితంగా ఎన్నికల కార్యాలయంగా ఉపయోగించడానికి ఓనర్సు ఎసోసియేషన్ తీర్మానించింది. శ్రీ ప్రభాకరచౌదరి పట్టణ టీస్టాల్స్ ఓనర్స్ ఎసోసియేషన్ గౌరవాధ్యక్షులుకూడా.

శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ స్వాగతం చెప్పి, వందన సమర్పణ చేశారు.

ఎన్నికల కార్యాలయం చిరునామా: కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయం ప్రభుత్వ ట్రైనింగ్ కాలేజి తూర్పు గేటు ఎదుట, రాజమండ్రి - 2. (వి. వి)

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి రు 400 వాగ్దానం

కంభం, డిసెంబరు 23

కృష్ణాజిల్లా కంభంలో డిసెంబరు 23 వ తేదీరాత్రి 9 గంటలకు కమ్యూనిస్టు ఎన్నికల ప్రచారం సందర్భంగా శ్రీ తాపేల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

గ్రామ సర్పంచ్ శ్రీ పెన్నా రాధాకృష్ణమూర్తి ఉపన్యసించారు. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ యిసుగంటి కాశేశ్వరరావులను ఆహ్వానించారు.

గ్రామంలో కూలీలు రైతులు అందరూ కలసి ఎన్నికల నిధికై నాలుగువందల రూపాయలను వాగ్దానం చేశారు.

శ్రీ వెంకటేశ్వర్లుమాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా ఈ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి అయిన శ్రీ కోదండ రామయ్యగారు యీతాలూకా పార్టీనిర్మాణంలో ప్రధానపాత్ర వహించారని ఎవరేనీ త్యాగాలు చేశారని వారిని గెలిపించవలసిన అవసరాన్ని వివరించారు. సభానంతరం కృష్ణదళం కా

రేడియో

శనివారం డిసెంబరు 31
శక 1888 ★ పుష్య 10

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం.-ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 బజారు ధరలు: 6.55 విరామసంగీతం: 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు): 7.30 పాలపిల్లి: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వార్తాలాపం: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 12.30 కార్మికులకు; 1.00 తరుణభారతి - యువజనుల కార్యక్రమం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 ఆధ్యాత్మ రామాయణం కీర్తనలు: 6.00 అం. వా; 6.05 వార్తా బృందము: 6.15 ప్రాం. వా: 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వంటసీమలు; 7.00 తె. వా: 7.15 దీక్ష: 7.30 ప్రసంగం: 7.45 నాటిక: 8.00 సంగీతోత్సవం: 8.30 రేడియో న్యూస్‌రీల్: 8.40 లలిత సంగీతం: 9.00 అం. వా: 9.15 హార్లు: 9.20 విరామ సంగీతము: 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం: 11.00 అం. వా: 11.05 జనగణమన - సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం.మంగళధ్వని - కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 అం.వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 వార్తాగోష్ఠి: 7.00 తె. వా: 7.15 వి. రిలే: 7.30 గానమధుర: 7.45 సుగం సంగీత్: 8.00 అం. వా: 8.15 హిం. వా; 8.30 వి. రిలే: 9.00 ప్రసార సమాప్తి.

11.45 మాధ్యమిక పాఠశాలలకు-ఉర్దూ: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 తరుణభారతి యువజనులకార్యక్రమం; 1.30 అం. వా; 1.40 చిత్రగీతే; 1.50 తె. వా; 2.00 సుగం సంతీతం; 2.10 ఉ. వా: 2.20 ఉర్దూలో కదంబ కార్యక్రమం: 3.00 కన్నడ శ్రోతలకు: 3.15 మరాఠీ శ్రోతలకు; 3.30 బాలానందం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 వి.రిలే; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా - ఉర్దూ: (హైద్రాబాద్ - కడప లు మాత్రమే) 6.15 ప్రాం. వా: 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 దీక్ష: 7.30 చిత్రసీమ; 7.45 వి. రిలే; 8.00 హిందీ ప్రసంగం; 8.10 సరిదయుపత్రం; 8.20 ఉర్దూప్రసంగం 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 చిత్రసీమ; 9.00 అం. వా; 9.15 ఉ. వా; 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11.00 అం. వా; 11.05 హిం. వా: 11.10 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై)

సాయంత్రం 5.30 నుండి రా॥ 10.40వరకు
శనివారములు మాత్రము
(సా॥ 5.30 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

89.42 మీ. (3335 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయము, 6.00 హై. ఎ. వలె; 7.45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

8.00 హై. ఎ. వలె; 8.30 సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై.)

11.45 గాత్రసంగీతం: 12.05 సమాప్తి:

మధ్యాహ్నము: 12.30 హై. ఎ. వలె 2.10 చిత్రసీమ: 2.30 వయోలిన్: 3.30 హై. ఎ. వలె; 4.00 ప్రసార సమాప్తి.

62.60 మీ. (4800 కిలోసై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె; 7.0; తె. వా: 7.15 హై. ఎ. వలె; 8.20 వార్తాగోష్ఠి; 8.30 హై. ఎ. వలె; 9.15 వార్తలు; 9.20 విరామసంగీతం: 9.30 హై. ఎ. వలె; 11.10 వాతావరణసూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.1 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళగానం: 6.40 అం.వా: 6.45 సంగీతామృతం: 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి: 7.30 వి. ఎస్. రాజారత్నం: 8.00 అం.వా: 8.15 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

మధ్యాహ్నము: 11.35 ప్రాంతీయ శెయిరిగోల్: 1.00 ఆంగ్లమున 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.సైగాలు:

సాయంత్రం: 5.30 ఆంగ్లం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ శెయిరిగోల్: 6.15 విరామ సంగీతం: 6.20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమవివరణ: 6.45 స్థానిక: 7.00 తె. వా: 7.15 చిత్రగానం; 7.30 గీతమాలిక; 8.00 ఆంధ్రమహిళ; 8.15 మెల్లిశై మాలై: 8.30 రేడియో న్యూస్‌రీల్: 8.45 వ్యవసాయం; 9.00 అం. వా: 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం: 9.30 ఆంగ్లమున; 11.00 అం. వా: 11.05 ఆంగ్లమున; 11.30 వాతావరణసూచన - జనగణమన.సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, డిసెంబర్ 29

1966 అక్టోబరులో జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి నెంబర్లు దిగువ ప్రకటించబడినాయి

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలలో విద్యనభ్యసించ దానికి ఈ ఉత్తీర్ణులు అర్హులుగా ఎంచబడతారు.

ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతం

శ్రీకాకుళం జిల్లా

1 24 30 41 47 53 58 59 60 64 79 110 29 33 44 52 56 57 79 80 86 204 13 18 29 30 31 39 41 42 57 62 84 72 73 74 76 87 89 304 26 31 45 48 56 నుండి 62 66 67 70 97 400 08 నుండి 09 11 13 15 19 20 25 26 27 29 30 33 39 44 47 56నుండి59 59 65 67 70 72 75 79 81 83 87 నుండి 91 93 నుండి 95 97 98 504 05 11 14నుండి 16 18 19 22 24 29 30 34 39 40 49 52 53 55 నుండి 59 80 నుండి 82 85 నుండి 88 78 79 83 నుండి 86 91 నుండి 94 96 602 04 నుండి 07 10 12 17 నుండి 19 22 29 31 33 37 38 90 93 746 54 59 61 64 నుండి 69 92 93 801 10 15 16 17 25 26 29 30 32 నుండి 35 37 41 45 49 నుండి 51 56 58 60 62 63 68 69 74 88 90 94 95 97 98 900 03 04 11 15 16 25 33 39 40 42 43 45 47 51 60 64 65 69 73 78 78 79 85 90 96 97 99

1002 06 11 13 19 23 29 30 32 33 36 37 39 46 47 53 59 61 నుండి 64 66 69 71 72 75 76 77 79 నుండి 82 86 89 97 98 103 26 34 39 1142 76 80 85 95 96 99 201 02 03 నుండి 12 17 22 24 25 37 41 59 65 76 79 94 95 301 04 05 22 నుండి 24 26 నుండి 29 35 38 44 49 56 59 నుండి 61 63 65 67 88 94 99,

విశాఖపట్నంజిల్లా

1415 17 18 23 41 46 66 75 83 97 509 27 29 30 34 39 43 54 55 64 75 76 89 90 93 97 98 99 602 09 15 నుండి 18 25 26 27 31 33 నుండి 36 39 43 52 53 55 56 65 66 75 77 81 82 85 87 93 99 703 19 21 26 27 45 46 82 824 44 49 67 69 74 79 94 95 912 19 20 21 27 నుండి 30 36 43 60 64 71 73 74 76 80 81 85 87 88 89 97 98

2005 11 14 16 69 69 75 76 82 89 97 100 03 04 05 13 14 35 140 76నుండి 81 92 94 95 207 09 20 21 25 32 33 50 66 72 73 84 88 94 300 01 02 06 07 09 11 14 16 17 18 28 32 40 47 48 59 66 68 73 74 83 90 94 95 98 99 400 02 నుండి 06 12 13 16 27 32 35 36 42 47 49 55 62 63 64 71 82 90 505 07 08 18 22 23 26 నుండి 29 31 33 38 43 44 47 48 50 52 53 56 59 62 65 69 74 76 78 807 10 13 16 21 22 23 33 35 36 51 54 56 59 660 700 02 05 06 11 18 20 22 35 37 40 41 42 47 50 53 68 78 80 91 94 95 96 802 నుండి 04 22 35 37 52 53 56 59 62 64 72 75 77 నుండి 80 82 91 92 97 901 03 39 53 55 59 61 983.

తూర్పు గోదావరిజిల్లా

2991 92 94 3001 నుండి 03 06 09 11 31 33 34 40 43 50 59 67 69 70 నుండి 72 74 75 77 78 84 నుండి 86 88 89 91 93 నుండి 95 102 04 07 12 21 27 28 31 33 నుండి 35 37 నుండి 39 41 45 నుండి 47 49 55 61 70 76 80 88 నుండి 90 205 09 10 12 14 15 16 38 41 42 49 49 51 52 54 56 నుండి 60 62 నుండి 67 69 72 73 74 86 93 96 97 301 03 04 07 18 24 31 33 37 41 54 56 58 60 64 65 70 73 74 75 79 నుండి 82 85 87 91 92 93 95 98 400 01 03 08 నుండి 11 20 22 24 26 34 39 40 41 43 47 49 52 55 56 58 60 62 64 65 69 70 75 76 78 81 83 84 85 88 91 92 94 95 501 15 16 25 42 43 51 54 56 59 63 65 66 67 70 75 82 86 90 91 93 94 98 97 602 04 07 22 27 32 33 34 35 45 50 51 52 54 62 65 70 75 78 80 729 37 58 58 61 765 73 76 79 87 88 89 97 802 11 14 15 16 17 19 20 23 28 40 41 42 46 48 52 54 65 75 76 77 79 80 81 83 86 87 89 90 93 95 937

4059 76 81 90 93 107 09 14 18 22 31 42 62 76 78 79 83 84 87 92 96 210 11 27 29 31 34 39 42 46 49 53 60 71 74 81 88 91 99 304 06 16 17 47 54 68 71 75 80 83 90 96 97 403 09 10 13 20 22 46 48 56 64 73 84 92 93 94 97 501 04 14 21 62 801 11 23 31 58 63 66 79 81 90 704 13 14 24 36 37 42 71 72 75 76 84 99 804 07 14 15 18 20 21 23 23 29 37 39 41 68 79 85 94 96 906 08.

పశ్చిమగోదావరి జిల్లా

4958 64 67 69 92 95 99.

5005 07 36 66 67 73 81 88 105 07 08 11 16 20 21 23 27 29 32 37 39 44 46 49 నుండి 51 55 57 68 84 90 96 97 200 07 11 44 45 50 52 57 58 64 66 నుండి 69 73 78 79 83 89 91 నుండి 93 99 301 15 358 403 13 17 25 32 39 48 నుండి 49 55 66 69 70 75 76 81 84 90 98 501 14 26 27 45 54 57 69 71 77 88 92 95 609 18 నుండి 20 22 32 33 37 40 43 46 49 52 56 59 62 నుండి 64 66 69 86 89 91 94 నుండి 96 99 700 02 06 08 14 35 70 79 80 83 85 91 94 99 నుండి 803 09 నుండి 13 15 26 నుండి 29 35 40 50 నుండి 56 62 63 66 68 70 71 74 79 85 86 87 92 94 95 900 18 23 34 43 59 63 64 66 67 80 92

కృష్ణాజిల్లా

5999

6002 06 09 12 19 22 23 28 38 55 60 63 69 69 72 73 75 76 80 81 83 87 88 96 97 99 100 03 04 05 08 10 14 15 16 18 23 26 29 31 37 40 52 55 60 62 63 64 69 74 77 94 95 99 204 22 23 25 36 39 40 41 45 47 49 51 55 61 63 64 66 69 72 73 74 90 91 97 301 02 03 07 08 13 14 15 18 20 27 30 31 34 39 41 44 45 52 64 69 89 78 నుండి 80 84 85 87 95 97 98 99 404 నుండి 08 09 17 18 20 21 23 నుండి 27 29 నుండి 32 34 35 37 39 నుండి 45 48 49 52 54 56 61 62 63 66 67 70 71 74 నుండి 77 80 83 84 87. నుండి 90 92 నుండి 95 98 99

6503 08 09 14 18 23 24 29 30 34 39 41 49 50 55 80 83 84 91 94 95 97 నుండి 601 04 10 12 17 18 19 22 24 25 26 28 43 45 59 73 87 707 08 12 19 21 23 26 27 29 31 32 33 36 37 39 40 42 44 46 47 49 51 52 56నుండి59 63 64 70 71 77 79 81 82 92 96 93 800 08 10 14 50 57 65 70 71 73 75 76 78 89 90 91 94 98 905 17 21 23 25 27 63 71 74 87 7001 02 04 08 11 16 17 22 27 29 33 39 45 48 54 57 61 63 69 71 73 84 86 89 96 98 99 106 10 11 15 18 66 69 72 74 81 95 221 22 27 30 52 53 77 97 300 12 14 24 45 46 55 58 59 59 62 66 72 80 82 83 87 92 94 96 97 99 403 06 11 14 15 18 19 23 27 39 39 47 49 51 53 54 59 59 61 63 72 73 77 80 81 93 96 97 99 500 03 18 29 30 31 33 34 35 39 40 44 45 46 47 48 49 54 69 70 71 72 74 603 19 20 46 54 55 56 62 67 72 73 83 88 95 96 708 09 11 12 13 16 20 23 25 26 27 29 34 37.

గుంటూరు జిల్లా

7849 49 52 59 64 74 81 83 85 86 89 90 92 93 95 97 902 03 05 10 15 17 19 24 29 31 32 33 39 39 41 44 47 49 నుండి 52 57 59 60 68 74 75 79 80 84 85 98

8000 01 03 06 10 14 16 17 20 22 30 31 33 34 38 39 40 46 53 57 58 60 61 67 69 71 73 74 75 76 77 82 88 97 105 నుండి 08 10 11 18 24 32 40 41 42 44 50 నుండి 54 62 65 69 71 72 77 84 85 86 90 91 92 95 నుండి 200 02 09 04 07 09 14 17 24 26 27 28 31 నుండి 34 36 37 39 41 43 44 51 53 60 62 67 68 69 72 81 87 302 నుండి 06 10 12 14 16 19 20 21 23 33 37 39 40 41 45 47 52 57 60 62 67 69 70 74 75 76 78 80 86 87 445 50 51 53 63 65 74 77 81 86 89 98 500 05 07 08 09 11 15 17 20 22 24 25 38 నుండి 40 42 46 నుండి 48 83 91 627 29 35 39 నుండి 42 48 56 59 60 62 64 67 69 72 76 79 81 82 83 88 92 93 98 702 18 19 21 25 26 31 32 34 39 41 42 46 48 50 51 54 62 67 71 82 94 801 04 12 24 25 26 31 34 36 37 39 41 43 నుండి 47 53 58 59 62 64 65 66 69 72 78 82 87 90 నుండి 93 99 900 04 నుండి 08 10 12 15 23 24 27 28 35 47 74 76 81 82 84 87 89 90 94.

9005 06 08 15 20 30 32 34 36 38 39 41 45 47 63 67 70 72 74 76 77 81 82 97 98 100 02 03 04 05 10నుండి 12 14 నుండి 20 23 25 26 27 34 41 45 నుండి 47 56 57 65 నుండి 67 73 78 82 210 11 12 15 26 27 59 64 70 73 75 76 85 నుండి 87 89 97 304 06 10 11 18 నుండి 20 22 23 25 29 32 34 36 38 44 45 53 58 61 64 65 66 73 81 82 84 85 89 91 93 96 97 99 403 06 10 17 18 19 23 24 25 27 28 30 31 32 40 41 42 44 48 51 54 56 57 59 62 64 65 67 72 74 75 77 78 79 81 82 83 91 92 95 98 500 16 22 23 25 35 43 49 50 54 57 61

ఖమ్మం జిల్లా

9603 09 10

ఓ.ఎస్.ఎస్.యల్.సి

విశాఖపట్నం
9623 మాత్రం,

తూర్పుగోదావరి
9623 34 44

కృష్ణా
9658 69 70 72

గుంటూరు
9677 82

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతం

9693 719 20 31 33 35 50 54 61 62 64 65 67 74 78 79 83 800 02 04 06 22 26 29 34 35 36 39 46 49 49 55 56 61 84 87 98 900 21 29 30 31 32 36 46 49 54 57 67 78 79 82 83 92.

10004 78 80 81 133 232 51 57 65 71 73 349 73 80 93 400 03 16 23 27 30 44 45 52 54 56 60 65నుండి69 75 76 80 90 91 96 509 15 18 22 24 31 54 55 56 62 74 87 89 91 94 96 97 600 01 02 16 17 21 25 29 30 31 34 నుండి 39 43 44 45 49 49 50 57 59 59 61 64 65 66 69 72 73 76 77 83 84 86 95 98 99 704 06 10 12 14 16 24 25 28 30 31 32 34 44 53 56 57 59 60 61 63 నుండి 69 72 73 75 77 నుండి 82 85 89 93 95 98 806 నుండి 09 14 24 25 30 34 36 37 38 49 49 50 54 నుండి 59 61 63 67 69 75 77 78 83 89 90 937 44 45 46 50 51 69

11107 15 20 23 25 29 30 34 42 46 50 53 59 61 64 65 70 73 77 80 83 93 95 97 98 214 27 35 65 80 86 87 94 96 326 39 59 67 69 76 78 80 91 92 94 96 400 01 02 05 06 09 10 17 24 33 35 37 42 49 55 61 64 66 69 74 77 501 04 05 16 17 22 23 27 49 50 70 71 75 79 604 05 09 15 17 19 23 24 50 57 60 69 74 703 13 20 26 39 42 66 97 800 03 23 44 53 54 60 62 65 80 81 87 91 93 94 96 97 901 06 10 11 14 21 26 29 43 55 66 70 80 82 84.

12010 30 36 39 42 46 54 55 57 60 62 64 72 77 84 87 92 95 96 97 99 110 11 12 17 24 31 35 37 87 224 45 52 54 55 67 75 85 95 334 56 60 64 65 71 76 77 84 86 402 04 05 09 61 64 70 79 81 82 90 93 94 95 501 10 13 24 25 28 31 35 38 40 45 47 51 53 54 58 61 63 72 74 78 81 82 84 86 88 89 91 94 95 99 600 01 05 10 11 34 63 64 71 72 73 74 81 83 నుండి 86 89 నుండి 22 96 700 01 0509 11 15 27 28 30 34 42 43 45 49 54 55 60 61 63 801 80 85 902 44 46 49 50 53 63 65 69 77 79 81 82 88 93 96 98 99.

13003 04 05 12 14 74 75 78 92 96 101 03 09 01 11 13 14 15 17 18 19 23 24 31 నుండి 34 39 43 44 50 52 నుండి 55 59 61 64 65 67 నుండి 71 73 85 89 94 95 97 214 21 22 23 25 28 31 32 39 49 63 66 67 నుండి 81 83 85 నుండి 88 92 93 94 95 98 301 02 03 04 07 15 19 21 24 40 42 46 49 53 56 59 63 69 72 73 76 79 80 81 89 454 509 13 14 15 16 17 20 22 31 35 37 52 53 59 60 634 36 54 56 62 69 73 76 80 83 84 86 92 93 94 95 700 06 09 17 21 22 24 35 39 41 45 52 57 59 60 66 72 73 74 87 91 802 05 11 18 20 23 29 47 62 63 64 952 56 57 59 59 69 70 71 73 76 78 81 83 84 93 97.

14000 04 07 13 15 18 23 25 63 64 67 69 72 73 81 83 84 87 89 95 96 100 03 04 08 10 17 18 19 21 22 23 25 నుండి 29 31 34 35 36 37 నుండి 42 45 46 47 49 51 53 54 57 58 61 62 64 85 72 3 76 77 78 84 86 91 95 99 204 09 10 13 16 18 20 22 26 33 39 42 45 78 99 304 09 10 12 13 15 23 24 26 37 39 45 46 53 87 96 97 98 99 406 12 13 16 21 30 34 36 40 42 45 50 53 55 56 57 66 82 509 19 21 27 35

ఓ.ఎస్.ఎస్.ఎల్.సి.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతం

14357 98 600 05 12 16 17 19

తుది క్రింది నెంబర్ల పరీక్షాలు నిలుపుచేయబడినాయి.

11007 నుండి 11106 14571 నుండి 14575

తరువాత నెంబర్ల పరీక్షాలు తరువాత ప్రకటించబడుతాయి.

3971 నుండి 4051 10135 నుండి 10228.

అనావృష్టి మూలంగా మైలవరం సమితిలో దెబ్బతిన్న పంటలు

1966-67కు శిస్తు, తీర్వాలపై రెమిషన్‌కు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 28

అనావృష్టి మూలంగా కృష్ణాజిల్లా మైలవరం సమితి ప్రాంతంలో పంటలు దెబ్బతిన్నందున 1966-67 కు శిస్తు, తీర్వాలపై రెమిషన్ ఇవ్వడం అవసరమని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రభుత్వాన్ని అర్థించారు

వారి ప్రకటనలో యిలా వుంది.

"కృష్ణాజిల్లా మైలవరంసమితిప్రాంతంలో గత సంవత్సరం అనావృష్టి వలన పంటలు పండలేదు. వ్యవసాయ కూలీలు పనులులేక అనేక బాధలకు గురయ్యారు. రైతాంగం తమసున్నదంతా వ్యవసాయంపై పెట్టుబడిపెట్టి పంటలులేక నానా అగచాట్లకు గురయ్యారు. ప్రకృతికం దీన పరిస్థితులుచూచి ప్రభుత్వం కరువు నివారణ పనులను పూనుకొన్నది. ఎంతో కష్టంతో గత సంవత్సరం గడచి పోయింది.

ఇక 1966 లో సకాలంలో వర్షాలు కురిసి సక్రమంగా పంటలు చేతికి వస్తాయి ప్రజా నీకంఅంతా ఆశించారు. కాని రైతాంగం గత సంవత్సరం కరువు నుండి తట్టుకొన్నప్పటికి అనేక వసతులలో అప్పులు తెచ్చి వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టారు పంటలు పండునని ఆశించారు. కాని వరిస్థితులు ఎదురయ్యాయి. విజయవాడ తాలూకా పొంగులూరు, మద్దిరాలపాడు, నాగులూరు ప్రాంతమంతా వర్షాభావం వలన చెరువులన్నీ పూర్తిగా ఎండి పోయాయి. చెరువులోదాటు పంటలన్నీ ఎండిపోయాయి 1/10 వంతుకంటే కన్నా ఎక్కువలేదు అలాగే పెద్ద చెరువులు మెలుపచెలి, దంద్రూపాడు, మైలవరం మొదలగు అనేక చెరువుల క్రింద పంట పూర్తిగా తెల్లకంకి వేసి 1/10 పంటకూడా లేదు మొత్తంమైలవరం,పెన్నా పీట సమీప ప్రాంతంలో రెడ్డిపాడు మొదలగు ప్రాంతమంతా పంటలన్నీ పూర్తిగా పోయాయి. పెట్టుబడి తొన్నకూడా రాలా దెబ్బతిన్నది

నిరుకు కరువులో బాధపడిన ప్రకాశీకంపై 'మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు' తిరిగి రెండవ సంవత్సరం వరుసగా తీవ్రనీ కరువు ఏర్పడింది. రైతులు అనేక అప్పులు చేసటంవలన వ్యవసాయ ఖర్చులు పుట్టనందున వడ్డీ వ్యాపారస్థులు వత్తిడితో నష్టపడవలసుతున్నారు. ఇట్టి స్థితిలో ప్రభుత్వం భూమిశిస్తు, నీటిపన్నులు, బకాయి పెట్టుట, ప్రభుత్వ అప్పులు వసూలు పూనుకోవటం రైతాంగాన్ని అనేక బాధలకు, యిబ్బందులకు గురిచేయటం అవుతుంది.

కాన ప్రభుత్వం వెంటనే పెట్టప్రాంతమునకు తగ్గ దిగువ సహాయంచేసి ఆదుకోవాలి.

1. ప్రస్తుత 1966-67 కు భూమిశిస్తు నీటి తీరువా రెమిషన్ యివ్వాలి.

2. గత సంవత్సరం పెట్టులను వాయిదా వేయాలి.

3. శిస్తు రెమిషను యివ్వని ప్రాంతంలో ప్రభుత్వ అప్పులను వాయిదా వేయాలి.

4. నీటి ఎద్దడి ప్రాంతంలో పంచనీటి బావులు లోతు చేయించుటకు పూనుకోవాలి.

5. వ్యవసాయ కూలీలకు ఎనుకు కల్పించుటకు మైనరు ఇరిగేషను పనులు చేపట్టాలి. చెరువు మరమ్మతు కార్యక్రమం తీసుకోవాలి.

రెవిన్యూ అధికారులు ప్రభుత్వం నుండి కరువు సహాయ కార్యక్రమం రాలేదా? శిస్తు రెమిషన్ అర్హత రాలేదని శిస్తువసూళ్ళ కార్యక్రమంనకు పూనుకుని ఇప్పుడు పూనుకునే ప్రయత్నంచేస్తున్నది.

కాన ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని ప్రకాశీకానికి రక్షణ కలిగించాలి."

మంగళగిరి నీటి సరఫరా స్కీం ఆగిపోయిన స్థితి

మంగళగిరి డిసెంబరు 27

గ్రామీణ మంచినీటి సరఫరా పథకం క్రింద మంగళగిరికి కృష్ణానది నుండి మంచి నీరు సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం 12½ లక్షల రూపాయలు గ్రాంటు చేసింది. ఇప్పటికి గ్రామంలో కందకాలు త్రవ్వి కొన్ని బోట్ల పైపులు బిగించారు. ఈ దశలో మంగళగిరిని పట్టణ ప్రాంతంగా నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటును ఆపివేసినట్లుగా తెలుస్తున్నది. త్రవ్విన కందకాలు పూడ్చుక ముందే ఈ పథకానికి అంతరాయం కలగటం గ్రామ ప్రజలను ఆందోళన పడుచున్నది.

మంగళగిరిని మున్సిపాలిటీగా చేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది. అందువల్ల ఈ స్కీము ఆగిపోయిందని అంటున్నారు.

(వి. వి.)

లేఖలు

కళాశాల గ్రంథాలయ అధికారుల అగచాట్లు

మహాశయా,

కళాశాలల్లోని పనిచేయుచున్న లైబ్రేరియన్ల స్థితిని పరిశీలించినమీదట యు. జి. సి. వారు 200-500 లు జీతం యివ్వవలసినదిగా సిఫార్సుచేసి అందు నిమిత్తము కాగల ఖర్చును గ్రాంటు చేయగలరని, తమసిఫార్సు ననుసరించి ఆంధ్ర ప్రభుత్వంవారు దాదాపు నిరుపయోగమైన జి. ఓ. ఎం. ఎస్. నెం. 2031-ఎడ్యుకేషన్ తేది 22-7-66 నిబంధన చేసియున్నారు: ఈ జి. ఓ. లో 3 1) క్రింద మూడు క్లాజులు కలవు అవి (1) 5 సంవత్సరములు తాత్కాలిక సర్వీసు కలిగి పున్నవారుగాని లేక ప్రొబేషన్ పూర్తిచేసి ఉద్యోగము భద్రమైనవారుగాని లేక శాశ్వత ప్రతిపత్తిమీద నియమింపబడినవారుగాని, ఆ జీతానికి అర్హులని కలదు. ఇందులోని మూడుక్లాజులు పేర్కొన్నారు అని ప్రతి సామాన్యునకు అర్థము కాగలదు. కాని విద్యాశాఖ డైరెక్టరు 5 సంవత్సరములు సర్వీసు నిబంధన మూడు క్లాజులలోనివారికి పుండవలయునని ఆజ్ఞాపించు చున్నారు. దీని వల్ల ప్రస్తుతము పనిచేయుచున్న లైబ్రేరియన్లలో చాల కొద్దిమందికిమాత్రం ఆ జీతం వర్తించగలదు. 5 సంవత్సరములు ఆ సర్వీసు లైబ్రేరియన్ల విషయంగాని, పనితనంగాని ప్రొత్తగా నియమింపబడిన లైబ్రేరియన్ల కంటే ఏవిధంగాను ఎక్కువ పుండవు. ఆ సర్వీసుకూడ ఉండే సంస్థలోనిదై పుండవలయు ననుట శోచనీయం. ఇతర సంస్థలోని సర్వీసు లేఖను రాదట ఒక చిన్న విషయాన్ని ఆలోచించిన యెడల ప్రభుత్వం వారు అనుసరించుచున్న పాక్షిక దృష్టి బయల్పడగలదు. ప్రతి కళాశాలయందును పనిచేయుచున్న ఫిజికల్ డైరెక్టర్లు సర్వీసు నిబంధన లేకుండా 1961నుండియూడ యు. జి. సి. జీతం పొందుచున్నారు. కొంత కాలం క్రితం ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ఫిజికల్ డైరెక్టరుకు సీనియర్ లెక్చరర్ స్కేలు రు. 300-600 లు వర్తింప చేయవలసినదిగా సిండికేట్ అమోదించినది. ఫిజికల్ డైరెక్టర్లకు లైబ్రేరియన్లకు విద్యార్హతలు సమానమే గదాలవి. వాద్యతలు విధులు నిర్వర్తించటంలో యీ నూతన విద్యా పరిణామాలలో ఫిజికల్ డైరెక్టర్ల కంటె లైబ్రేరియన్లకు ఎక్కువ పున్నవర్నుడి ప్రతి ఒక్కరూ ఎరిగిన సత్యసత్యం.

పై జి. ఓ. లో 3 (ii) క్రింద యు. జి. సి. వారు నియమించిన నిబంధన చాల కోడ సీమంగా వున్నది. అందు తేది 22-7-65. తదుపరి నియమింపబడు లైబ్రేరియన్లు పోస్టు గ్రాడ్యేట్లు అయి వుండవలయునట. లైబ్రేరియన్‌కు అన్ని సబ్జక్టులయందును ప్రవేశము వుండవలయును. పోస్టుగ్రాడ్యుయేట్లు అధ్యయనంమాత్రంచేసినవ్యక్తినియమితసబ్జక్టునందే ప్రావీణ్యతను గడించుదురు, మిగిలిన సబ్జక్టులందు గ్రాడ్యుయేట్ లైబ్రేరియన్‌కు పోస్టు గ్రాడ్యుయేట్ లైబ్రేరియన్‌కు అనుభవము సమానము. గ్రంథాలయమనెడి అనేక సబ్జక్టులకు సంబంధించిన పుస్తకములు కలిగివుండును. కనుక యిద్దరికీ సమానమైన టెక్నికల్‌విద్య కలిగివుండి పోస్టుగ్రాడ్యుయేటు అయినంత మాత్రంచేత గ్రాడ్యుయేటు కన్న విధులు నిర్వర్తించటంలో మిన్న కానేరదు. అది కేవలం అతని సబ్జక్టునందు సంపాదించిన ప్రావీణ్యం వ్యవహరించుటయే కాగలదు. ఇకపోతే లైబ్రరీ సైన్సునందు పోస్టు గ్రాడ్యుయేట్‌కోర్సు డిగ్రీ లేక డిప్లొమావారికి అధ్యాపకులుగా గాని, లేక టెక్నికల్ లైబ్రరీలు, రీసెర్చి లైబ్రరీలలాంటివి నిర్వర్తించుటకుగాని ఉద్దేశింపబడినది. వీరిని కళాశాలయందు లైబ్రేరియన్‌గా నియమించటం కేవలం ఒక గ్రాడ్యుయేటును ప్రాథమిక పాఠశాలయందు అక్షరములు నేర్పుటకు నియమించటం కన్న తక్కువ కాగలదు. డిపొమా కోర్సు ఒక వ్యక్తిని ప్రొఫెసర్‌గా తన విధులను సక్రమంగా నిర్వర్తించుటకు ఉద్దేశింపబడినది. యు. జి. సి వారు ఇండియన్ యూనివర్సిటీలలో లైబ్రరీ సైన్సు అని సమర్పించిన రిపోర్టును పరిశీలించిన డిప్లొమాలో గ్రాడ్యుయేటు కళాశాలల యందు పనిచేయుటకు ఉద్దేశింపబడినదిగా వివరము కానంచు.

గవర్నమెంటువారు, యూనివర్సిటీ వారు కూడ ఇకనైనా వారి పాక్షిక దృష్టిని విడనాడి పై విషయములన్నింటిని సమగ్రంగా పరిశీలించి పై జి. ఓ.ను అవసర మయిన చోట్ల సవరించాలి.

ఇట్లు,
వి. వి. రావు,
లైబ్రేరియన్
కాకతీయ త్రిభాషాకళాశాల,
విజయవాడ.

ఎర్రగొండపాలెంలో హెచ్చు ధరకు సరుకుల అమ్మకం

మహాశయా,

కర్నూలుజిల్లా యర్రగొండపాలెంలో ప్రభుత్వము వారు వ్యాపారస్థులద్వారా పౌరసరఫరాలను లైసెన్సులు యిచ్చి వారిచుంచి నియ్యము అమ్మించు చున్నారు. కాని వ్యాపారస్థులు సక్రమమైన మార్గములో అమ్మకము చేయుచున్నదీ, లేనిది తనిఖీ చేయుటలేదు.

బియ్యము కిలో 1 కి నిర్ణయించిన ధర 83 పైసలు కాగా 87 పైసలు, శొన్నులు కిలో 1 కి 0.43 కాగా 0.47, కిరసనాయిలు లీటరు 1 కి 0.56 కాగా 0.60 పైసల చొప్పున అమ్ముతూ బిల్లులు అడిగినా యివ్వటంలేదు. కూడుపరుసు బదులుకొట్టుతున్నారన్న వార్త మార్కెట్ ద్వారా బియ్యము యితర గ్రామములకు అమ్ముతున్నారు. డీలర్ల అక్రమ చర్యలను గూర్చి యర్రగొండపాలెం పిటిషనర్లు తహసీలుదారుకు విన్నవించగా తగిన చర్య తీసుకొన్నట్లుగా తెలిసినది. మార్కాపురం సివిల్ సప్లయి ఆఫీసు వారు తగిన చర్య తీసుకొని మార్కెట్ స్టేల్ మెంట్ వగైరాలు తీసుకొనియున్నారు. పై అక్రమ చర్యలను గురించి ప్రభుత్వము వారికి 22-8-66, 21-9-66 14-10-66 తారీకులలో వినతి పత్రములు పంపుకొని యున్నాము. కాని ప్రభుత్వము వారు డీలర్ల అక్రమ చర్యలను గురించి యెటువంటి చర్య తీసుకొని యుండలేదు. ఇప్పుడయినా తీసుకొనగలరా?

ఇట్లు
వి. యి ప్రహీమ్
ప్రసిడెంట్ : కో ఆపరేటివ్ సొసైటీ
యర్రగొండపాలెం

సామాన్య ర

ఆంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు అమెరికా ప్రతిపాదన

ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించినట్లు మంత్రి చెన్నారెడ్డి ప్రకటన

మచిలీపట్నం, డిసెంబరు 28

మచిలీపట్నంలో గాని లేక కాకినాడలో గాని సహకార ప్రాతిపదికపై ఎరువుల ఫ్యాక్టరీ నొకదానిని నిర్మిస్తామని అమెరికా పారిశ్రామిక సంస్థ ఒకటి చేసిన ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి గత సోమవారంనాడు ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ తెల్పారు.

కృష్ణాజిల్లా వాణిజ్యసంఘం, రైస్ మిల్లర్లు, పప్పుదుంపల అసోసియేషన్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.

వ్యాపారులు తమంతతాము క్రమశిక్షణతో వ్యవహరిస్తే కంట్రోళ్ళు పెట్టవలసిన అవసరమే లేదని ఆయన అన్నారు.

సిండికేట్లను తాము వద్దనుచేసి, ఆ మొత్తాలను ప్రభుత్వానికి జమకట్టగలరని వ్యాపారులు హామీ ఇస్తే ప్రభుత్వం కమిషన్ టాక్సు విధించకుండేటట్లు తాత్కాలికంగా రద్దు చేయగలదని ఆయన అన్నారు.

షిప్పింగ్ కార్పొరేషన్ నౌక విశ్వతీర్థ జలప్రవేశం

విశాఖపట్టణం, డిసెంబరు 21

హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో నిర్మింపబడిన నౌక విశ్వతీర్థ నేడిక్కడ సాయం 4 గంటలకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హెచ్. సి. రఘురామ్ జల ప్రవేశం గావింపబడింది.

భారత షిప్పింగ్ కార్పొరేషన్ తరపున ఈ నౌక నిర్మింపబడింది.

ఉత్పత్తికంటే రాజకీయాలు ముఖ్యం

చైనా కార్మికులకు మావో కొత్త నినాదం

పెకింగ్, డిసెంబరు 28

సాంస్కృతిక విప్లవాన్ని ప్రోత్సహించి, గనులకుమాత్రం వ్యాప్తి నేయవలసిందిగా చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ కార్మికులకు విజ్ఞప్తి చేసింది. కేంద్రకమిటీ తరపున ఈ విజ్ఞప్తి మావోనేతృత్వం సంతకంతో వెలువడినదని పీపుల్స్ డైలీ వ్రాసింది.

ప్యాక్టరీల, గనుల అధిపతులుగాపుంటున్న రిపబ్లికు అధికార్లను, పెట్టుబడిదారీ పంథాను అనుసరించుచున్న పార్టీ అధికారుల పృతి రేకంగా పోరాటం సాగింపవలసిందిగా ఈ ప్రకటన కార్మికవర్గానికి పిలుపు ఇచ్చిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

"ఉత్పత్తికి ముందు ప్రాధాన్యత యివ్వాలనే" నినాదాన్ని తిరస్కరించి "ముందు రాజకీయాలే ముఖ్యం" అనే నినాదాన్ని చేపట్టవలసిందిగా మావో ఈ ప్రకటనలో ఉద్బోధించారని ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

"పట్టణాన్ని సుస్థిరం చేస్తే, ఉత్పత్తి దానంతట అదే ముందుకు సాగుతుందని" మావో తన ప్రకటనలో స్పష్టం చేశారని తెలిసింది.

"పెట్టుబడిదార్ల, అధునాతన రిపబ్లికులు కండ్లమన హారం చిన్నదైనది, సూదానంలో పనికి విశ్వాసంలేదు. భౌతికవాదంతో పోరాడాలం వుంటాలనే వారిలో పనకు నసు కలేదు సైద్ధాంతిక జీవన రంగంలో మావో ఆలోచనంటేనే పనకు విశ్వాసం." అనికేంద్రకమిటీతన ప్రకటనలో పేర్కొన్నది.

చైనా మాజీ రక్షణమంత్రి పెంగ్ టే హువాయ్ అరెస్టు

టాస్ వార్తాసంస్థ వెల్లడి

మాస్కో, డిసెంబరు 28

చైనా మాజీ రక్షణమంత్రి పెంగ్ - టే హువాయ్‌ను డిసెంబరు 24 న రెడ్‌గార్డులు అరెస్టుచేశారని సోవియట్ టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

జెన్‌పాల్ రాష్ట్రముఖ్య కార్యాలయంవున్న చెంగ్‌టూనద్ద 1951 సెప్టెంబరువరకూ రక్షణ మంత్రిగా వున్న పెంగ్-టేహువాయ్‌ని రెడ్‌గార్డులు అరెస్టు చేశారని, పెకింగ్ ఎయిర్ పోర్టుకు ఇన్‌స్ట్రక్టర్లు కు చెందిన రెడ్‌గార్డులు ప్రచురిస్తున్న "రెడ్‌ఫ్లాగ్" పత్రిక వ్రాసిందని, పెకింగ్ నుండి వచ్చిన వార్తను, సోవియట్ వార్తాసంస్థ ప్రకటించింది.

1951 న జరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ 8 వ విస్తృత సమావేశంలో హువాన్ జెంగ్ అధిపత్యధోరణి, అవకాశ తప్పుడాలను చేశారని సవరించారు.

అదే సంవత్సరం. రక్షణ మంత్రిగా లిన్‌పియావోను నియమించారు.

పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 28

లోక్‌సభ స్పీకరు శ్రీ హుకుమ్‌సింగ్ సంతోష్‌పతేసింగ్‌కు హోమ్ యివ్వని విషయం తనకేమీ తెలియదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ సుర్జీత్ అన్నారు.

రోజుకు 85 వేల టెలిగ్రాంలు

న్యూఢిల్లీ, డిసెంబరు 28

నిబంధనల మేరకు పని చెయ్యడం ప్రారంభించిన గత రెండు రోజుల్లోను సగటున 85వేల టెలిగ్రాములు పంపవలసివచ్చిందని అఖిలభారత టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఉద్యోగుల సంఘం నేడు తెలియజేసింది.

నూతన సంవత్సర అభివందనలకు సంబంధించిన టెలిగ్రాములు పంపడానికి టెలిగ్రాఫిస్టులు తీవ్రంగా కృషి చేయవలసి వచ్చిందని ఆ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. నాయర్‌మిట్స్ తెలియజేశారు.

పంజాబ్‌లో ఐక్యసంఘటనకు సంత్ ప్రయత్నం

ప్రతిపక్ష నాయకులకు ఆహ్వానాలు

అమృతసర్, డిసెంబరు 28

వచ్చే ఎన్నికలలో పంజాబ్‌లో ప్రతిపక్ష ఐక్య సంఘటనను ఏర్పాటు చేయడానికి అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

ఈ విషయం చర్చించడానికి అకాలీదళ్ కార్యవర్గ అత్యవసర సమావేశం జనవరి 1న జరుగుతున్నది.

జనవరి 4వ తేదీన ఐక్య సంఘటన నిర్మాణానికి సంబంధించిన సంప్రతింపులలో పాల్గొనడానికి కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్రపార్టీ, రిపబ్లికన్ పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులకు సంత్ ఫతేసింగ్ తంతి ద్వారా ఆహ్వానాలు పంపారు.

ఉల్లిధర లభించుట

ఉల్లిధర ఎకరం 40 రూపాయల చొప్పున సిద్ధంగా వున్నది. ఇప్పటి నుండి జనవరి చివరి వరకు లభించును. కావలసినవారు క్రింద వారిని సంప్రదించండి.

బోనం అచ్చిరెడ్డి.

పెనుమాక, (విజయవాడకు 3 మైళ్ళలో) గుంటూరు జిల్లా.

తంతి-తపాలాశాఖ

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో తప్ప ఆంధ్ర సర్కిల్‌లో టెలిఫోన్ అసరేటర్లకు అప్లికేషన్‌లు కోరబడుచున్నవి. స్త్రీలుకూడ అర్హులు. పోస్టులు ఇంపరీక్షా కాని పర్మనెంట్ చేయబడుచు లేక పొడిగింపబడ్డ, జీతం రు. 110-4-150-5-175- E. B.-6-205- E. B.-7-240 ఎరియు మూడోలు అలవెన్సులు.

విద్యార్హతలు: కాలేజి సర్టిఫికెట్లగాని, లేదా రాష్ట్ర ప్రభుత్వం వారిచే నిర్వహించబడు క్లరికల్ సర్వీసులకు అర్హత కలిగియున్న వర్కిటీ లేక విద్యాసంస్థలో బోధనేతరమైన ఇంగ్లీషులో జరుపబడు మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుంటారి. హయ్యరుసెకండరీ సర్టిఫికేట్ స్కూలులో 6 వ్యవహారంగాని 11 వ తరగతిగాని ఉత్తీర్ణులైనవారు అర్హులుకారు.

కావలసిన ఇతర అర్హతలు: (ఎ) ఎత్తు పొడవులకు ఫీమీ లేకుండా 1.45 మీటర్లు వుంటారి. (బి) కలర్‌లో దృష్టిలోపం లేకుండా వుంటారి. (సి) మంచి ఆరోగ్యం (డి) దాన విసరడారి. (ఇ) మాట స్పష్టంగాను, సాగునూను ఉండారి. మరియు (యఫ్) ఇంగ్లీషులోను ప్రాంతీయ భాషలోను బాగా మాట్లాడ గలిగి వుండారి. వయస్సు 1-1-1966 నాటికి 18 సంవత్సరములైన 23 సంవత్సరములలోపు వారై వుండారి. షెడ్యూల్ కులము షెడ్యూల్ జాతి అభ్యర్థులకు వయఃపరిమితి 5 సంవత్సరములు సడలింపబడును. వలసదారులకు, బంగాళీ నిర్వాసితులకు మొదలగువారికి మాత్ర వయఃపరిమితిలో సడలింపబడును. (వివరాల అప్లికేషన్ ఫారంతో ఇవ్వబడు సూచనలు ఫారంలో లభించును)

అభ్యర్థులకు సూచనలతోవున్న అప్లికేషన్ ఫారాలు ఉచితంగా జి. పి. ఒ. హైదరాబాద్‌లోను, అన్ని హెడ్ పోస్టాఫీసుల్లోను, అన్ని డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ ఆఫీసుల్లోను మరియు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆఫీసులోను 28-1-1967 వరకు లభించును. ఆంధ్రప్రదేశ్‌కు లభించవున్న అభ్యర్థులు అప్లికేషన్ ఫారాలు పోస్టు మాస్టర్ జనరల్, ఆంధ్రసర్కిల్, హైదరాబాద్-1 లకు పంపి పోస్టు ద్వారా పొందవచ్చును పూర్తిచేసిన అప్లికేషన్ ఫారాలు, అడిగిన డాక్యుమెంట్లతో సేవనాగాని లేక ఢిల్లీలో వున్న ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు ద్వారాగాని పోస్టుమాస్టర్ జనరల్ ఆంధ్రా సర్కిల్, హైదరాబాదువారికి 2-2-1967 లోపలవారి ఆఫీసుకు చేరవట్లు పంపాలి. 2-2-1967 తరువాత వచ్చిన అప్లికేషన్‌లు అంగీకరింపబడవు.

అభ్యర్థుల సెలక్షన్ ఏ యూనివర్శిటీచే గాని లేదా బోర్డుచేగాని నిర్వహింపబడిన మెట్రిక్యులేషన్ లేక, దానికి సమానమైన పరీక్షలో వచ్చిన మార్కుల పర్సంటేజీపై ఆధారపడి వుంటుంది. ఎస్సీలవి విద్యార్థులకు మరియు బోస్టు మరియు ఓరల్ పరీక్షలో వచ్చిన అర్హతలకు బోనస్‌మార్కులు కలుపబడును. అభ్యర్థులతో వారి లాలెజిక్ విషయంలో ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. సెలక్టయిన అభ్యర్థులకు మాత్రమే ఎలిజిలు తెలియజేయబడతాయి.

అభ్యర్థులు వారిని ఉద్యోగములో చేర్చు సందర్భంలో నిర్ణయింపబడిన ట్రైనింగ్ పొందుటకు వెళ్ళవలసి వుంటుంది. మరియు ట్రెయినింగ్‌లో వెళ్ళేటందు ఉద్యోగంలో చేరే సందు కొంత సెక్యూరిటీ కట్టవలసి వుంటుంది.

ఉద్యోగముల వివరములు:

1. కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సెక్షన్ - ఒక పోస్టు, షెడ్యూల్డు జాతి అభ్యర్థులకు రిజర్వు చేయబడినది.

2. హైదరాబాద్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డివిజన్ 15, పోస్టులు. వాటిలో 2 షెడ్యూల్డు కులము, 1 షెడ్యూల్డుజాతి అభ్యర్థులకు రిజర్వు చేయబడినది.

D A - 6 (474 / 66

కాంగ్రెస్‌కు సాయపడే మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీ వైఖరి

చిలకలూరిపేట సభలో యస్. యస్. పి. నాయకుల విమర్శ

గుంటూరు, డిసెంబరు 28

ప్రతిపక్షాలమధ్య ఎన్నికల సర్దుబాట్లు సందర్భంగా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శిస్తున్న ధోరణి కాంగ్రెసుకు సహాయ పడేటట్లుగా వున్నదని చిలకలూరిపేటలో సంయుక్త సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ యస్. యస్ పి నాయకులు శ్రీ తుమ్మల చౌదరి ప్రభృతులు విమర్శించారు.

ఈనెల 25 వ తేదీన గుంటూరుజిల్లా చిలకలూరి పేటలో సంయుక్త సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది.

సభకు శ్రీ పొట్టూరి నరసింహారావు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీయుతులు భట్టు వెంకటేశ్వరరావు, రావెల సోమయ్య, తుర్లపాటి సత్యనారాయణరావు తదు పార్టీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

గుంటూరు జిల్లా యస్. యస్. పి. నాయకులు శ్రీ వల్లపోట్ల సాంబశివ కాంగ్రెసును గద్దె దింపాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు.

రాష్ట్ర యస్. యస్. పి. కార్యదర్శి శ్రీ తుమ్మలచౌదరి ప్రసంగిస్తూ, కాంగ్రెస్ నాయకత్వం కేవలం వ్యక్తిగత స్వార్థంతోనూ, దురాపేక్షతోనూ, ప్రజలను ద్రోహం తలపెడుతున్నదని, దేశద్రోహులను రక్షణ కల్పించేందుకు పైతం పనుకాడటంలేదని విమర్శించారు.

కాంగ్రెసేతర పక్షాలమధ్య మౌలికమైన భేదాలున్నప్పటికీ ప్రజలను ప్రలుభపెట్టగా పరిణమించిన కాంగ్రెసును ఎన్నికలలో ఓడించేందుకు సమైక్యంగా కృషి చేయవలసిన అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు.

గుంటూరుజిల్లాలో ప్రతిపక్షాలమధ్య ఎన్నికల సర్దుబాట్లు జరిగిన కృషిని వివరిస్తూ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ధోరణి కాంగ్రెసుకు సహాయపడేదిగా వున్నదని వివరించారు. అందువల్ల మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు పొరపడికొని తమ పనాయకత్వాన్ని సంస్కరించేందుకు పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక విశ్వవిద్యాలయాల్లో నిధుల వినియోగం

విద్యా ప్రమాణాల అభివృద్ధికి అవసరమని ఆర్. వి. నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 28

మనకు విద్యారంగంలో లభించే పరిమిత నిధులను కొద్ది ఆధునిక విశ్వవిద్యాలయాల్లో మాత్రమే కాగిరావాలనీ, అందువల్ల ఆయా ప్రత్యేక ప్రాంతాల్లో విద్యాప్రమాణాల అభివృద్ధిని త్వరితపరచడానికి అవి సాధనాలుగా పనిచేస్తాయని అలహాబాద్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ శ్రీ ఆర్. వి. నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

ఆధునికవిద్యలో పద్ధతులెలా పరిణామం చెందాలనే అంశంపై చర్చించడానికి సమావేశ పరచబడిన అఖిలభారత ఉపాధ్యాయుల సభను జి. వి. నెహ్రూ ఆధ్యక్షత వహించారు. ఆధునిక విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యాప్రమాణాలకలిగిన ఉపాధ్యాయులు, విద్యార్థులు సృష్టించవలసివారనీ, ఇతర విశ్వవిద్యాలయాల విద్యా ప్రమాణాలపైన వారి వారు ప్రభావంకలిగి చేస్తారనీ ఆయన చెప్పారు.

వారు రోజులబాలు జరిగే ఈసభను కేంద్రవిద్యామంత్రిత్వశాఖ మంత్రి శ్రీ కాళీదాస్ నాగ్ ప్రారంభోత్సవం చేశారు. ప్రాచీన కోటాధ్యాయుల నుండి విద్యార్థులు వరకు ఎటువంటి విద్యాసంస్థల నుండి వ్రాసిన సభలు ఈ సభలో పాల్గొంటున్నారు.

పరిశ్రమల శాఖ

ఇంజనీరింగ్ పరీక్షలు

హైదరాబాదు, డిసెంబరు 28

పరిశ్రమల శాఖలో ఇంజనీరింగ్ పరీక్షలు నిర్వహించడానికి ఈ క్రింద తేదీలు నిర్ణయించబడినవి.

ఇంజనీరింగ్ పరీక్షలు: 1. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ - 2-2-1967 నుండి 4-2-1967 వరకు.

2. మెకానికల్ ఇంజనీరింగ్ - 6-2-1967 నుండి 8-2-1967 వరకు.

3. సివిల్ ఇంజనీరింగ్ - 9-2-1967 నుండి 11-2-1967 వరకు.

4. కెమికల్ ఇంజనీరింగ్ - 13-2-1967 నుండి 15-2-1967 వరకు.

5. మెటలర్జికల్ ఇంజనీరింగ్ - 16-2-1967 నుండి 18-2-1967 వరకు.

6. ఆటోమొబైల్ ఇంజనీరింగ్ - 20-2-1967 నుండి 22-2-1967 వరకు.

7. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ - 23-2-1967 నుండి 25-2-1967 వరకు.

8. ఇండస్ట్రియల్ ఎకనామిక్స్ - 27-2-1967 నుండి 1-3-1967 వరకు.

9. ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంట్ - 2-3-1967 నుండి 4-3-1967 వరకు.

10. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ - 6-3-1967 నుండి 8-3-1967 వరకు.

11. ఇండస్ట్రియల్ సేఫ్టీ - 9-3-1967 నుండి 11-3-1967 వరకు.

12. ఇండస్ట్రియల్ సైకాలజీ - 13-3-1967 నుండి 15-3-1967 వరకు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకా, ఒంగోలు పట్టణములో వున్న "శ్రీ బైరాగి మఠం" అనే ధార్మికసంస్థ పరిపాలనలో మిగిలిన సెక్యూలర్ తెలియ పర్చబడినట్లుగా అక్రమములు జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు తెలియుట వలనను;

మరియు పైన తెలియపర్చబడిన ధార్మికట్రస్టు ఎండోమెంటు సక్రమముగా నిర్వహింపబడలేదని నమ్ముటకు ప్రభుత్వమునకు తగినన్ని కారణములు కలిగియుండుటవలనను;

మరియు పైన తెలియపర్చబడిన ధార్మికట్రస్టు ఎండోమెంటు యొక్క సక్రమ పరియోజనాలకుగాను, ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) హిందూమత సంస్థలు దేవాదాయ ధర్మ దత్తుర్వ చట్టం, 1951 (Act xix of 1951) లోని అన్ని అంశములు మరియు దానిక్రింద చేయబడిన నిబంధనలు అన్వయించి చేయుట అవసరమని ప్రభుత్వము భావించుటవలనను;

మరియు పై చట్టముయొక్క సెక్షన్ 3 యొక్క సబ్ సెక్షన్ (1) ప్రకారము సంక్రమించు అధికారము ననుసరించి పై ధార్మికట్రస్టు ఎండోమెంటును పై చట్టములోని అంశములు మరియు దానిక్రింద చేయబడిన నిబంధనలు అన్వయించి చేయుచునే సంకల్పముతో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వుండుటవలనను;

అందుచేత పైధార్మికట్రస్టు ఎండోమెంటును పైతెలియ పర్చబడిన చట్టములోని అంశములు మరియు నిబంధనలు అన్వయించి చేయుటకు ఎవరికైనా ఎట్టి అభ్యంతరములున్నట్లయితే ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో నోటీసు ప్రకటించిన తేదీనుండి రెండు మాసములలోగా తెలుపుకోవలసిందిగా పైసబ్ సెక్షన్ (1) లోని అంశము ప్రకారము యింజమూలముగా నోటీసు వార్తకంగా తెలియ పర్చబడినది.

ఇందుకు సంబంధించి వచ్చు ఏవిషయాలనైనా ఆ తేదీ నుండిగా సెకండ్ సెక్రటరీ టు గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హోమ్ (ఎండోమెంట్స్) డిపార్టుమెంటు హైదరాబాద్ వారిచే తీసుకోబడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే పరిశీలించబడును.

ఎ. ఆర్. గోపాలన్

జాయింట్ సెక్రటరీటు గవర్నమెంటు

హోమ్ (ఎండోమెంట్) డిపార్టుమెంటు

షెడ్యూలు

1. O. S. నెం. 117/23 లో బ్రకారము కాబడిన స్కీము యొక్క అంశములు [illegible] ఆస్తులకింద లేదు, [illegible] 15 మందితో

2. మేనేజింగ్ ట్రస్టీ, [illegible] కోర్టు సమావేశములు యేర్పాటు చేయలేదు.

3. కోర్టు స్కీము ప్రకారము రెండు సంవత్సరములు కొకసారి సంస్థ యొక్క లెక్కలు ఆడిట్ చేయుచుండ లేదు.

4. లెక్కలు యింతవరకు కోర్టువారి ముందు సైతం చేసి వారి అనుమతి పొంది యుండలేదు.

5. మేనేజింగ్ ట్రస్టీ రెక్కలు యితర ట్రస్టులకు పూసింపబడలేదు.

6. సంస్థకు చెందిన ఫిక్సిడ్ సంస్థ ప్రయోజనాల కొరకు బహిరంగ వేలములో కాలు హక్కు కుక్కడు యివ్వలేదు.

7. సంస్థయొక్క నిధులు ఎప్పుడూకూడ, గుర్తించబడిన బ్యాంకులో డిపాజిట్ చేసియుండలేదు.

8. మొదటి మేనేజింగ్ ట్రస్టీ అయిన హనుమంతమ్రాగాని లేదా ఆయన తర్వాత వచ్చిన మేనేజింగ్ ట్రస్టీ అయిన వెంకట నరసింహారావుగాని వీ లెక్కలుయోక్క కోర్టువారికి అప్పగించలేదు.

9. కొద్దోలు మరియు సేర్నమిట్టగ్రామములలో సంస్థకు 150 ఎకరముల భూమి వున్నది. దీనిని బహిరంగ వేలములో కౌలుకు యిచ్చి వున్నట్లయితే సంవత్సరానికి రు. 15,000/- లు యీ భూమిపై రాబడి వచ్చియుండేది.

10. ఎప్పుడూ హనా ట్రస్టీకోర్టువారు సమ్మతి అడిగి కాక, ఆయన్ను కాలతో వుండేవారు. వారు ఒకరికి కొకరున్నట్లు తిరుగుచూనివుండేవారు.

11. అన్నపరస్పాలపరి మరణానికి చెందిన భారీ స్థలములోని ఎన్నో భాగము అనేకమంది పూర్వపు ట్రస్టీలు ఆక్రమణ చేసి వున్నారు. ఈ ఆక్రమణ చేసిన స్థలాలు తిరిగి స్వాధీనపర్చుకునేందుకు ఇంతవరకు ఎట్టి చర్య తీసుకోబడలేదు.

12. ప్రస్తుతపు ట్రస్టీ అయిన వెంకట నరసింహారావు, సీ. ఎం. గారు ఎప్పుడు మరియు దేవాదాయ ధర్మదత్తుర్వపు కమిషనర్, విజయవాడవారు ఆరోపణలు పంపినప్పుడు సంస్థయొక్క రికార్డులు, లెక్కలు చూపలేదు.

సోవియట్ సాయంతో నిర్మించిన హరిద్వార్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

వచ్చేవారం ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 28

74 కోట్ల రూపాయల వెచ్చించి సోవియట్ యూనియన్ సాయంతో హరిద్వార్ సమీపంలోని రాణీపూర్‌వద్ద నిర్మించిన భారీ విద్యుత్శక్తి కర్మాగారాన్ని, జనవరి 31వ తేదీన కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య లాంఛనంగా ప్రారంభోత్సవం చేయబడుతుంది. ఈ ఫ్యాక్టరీలో ఏటా 200 మంది టర్బో యంత్రాలు అవసరమౌతాయని అంచనా వేస్తున్నారు.

భారత్ జకార్తా వాణిజ్య ఒప్పందం

జకార్తా, డిసెంబరు 21

భారత్ ఇండోనేషియా దేశాల మధ్య వస్తువులను పెంపొందించేందుకు ఉద్దేశించిన ఒక ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

లోగడ సంతకం చేసిన ఒప్పందం ఈ సంవత్సరం మొదట్లో ముగిసింది.

ఈ కొత్త ఒప్పందం 1967 సంవత్సరాంతం వరకు వర్తించుతుంది.

ప్రస్తుత ఒప్పందం మీద భారత, ఇండోనేషియా వాణిజ్యమంత్రులు సంతకాలు చేశారు.

రెండు చోట్ల ఎన్నికల కొట్లాటలు

కాశ్మీర్ లోయప్రాంతంలో

శ్రీనగర్, డిసెంబరు 21

కాశ్మీర్‌లోయ ప్రాంతంలో నిన్న కొన్ని చోట్ల ఎన్నికల ప్రచారం ప్రారంభమైనా సంపూర్ణంగా జాతీయ సమావేశ పక్షం వారికీ, కాంగ్రెసు అభ్యర్థులకు మధ్య పోటీలు జరిగినట్లు సమాచారం అందింది.

పీపుల్స్ కాన్ఫరెన్స్ అనే పేరిట ప్రత్యర్థులు కాశ్మీర్ ముఖ్యప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ కాంగ్రెసు అభ్యర్థులు కాశ్మీర్ ప్రధాని సాదిక్ అలీ కాంగ్రెసు అభ్యర్థులు ప్రకటించారు.

రూర్కెలా కార్మికులపై పోలీసు కాల్పులు

14 మందికి గాయాలు

కలకత్తా, డిసెంబరు 28

రూర్కెలా ఉక్కు కర్మాగారం గేటుపట్ల నిన్న ఒరిస్సా మిలటరీ పోలీసులు, కార్మికులపై జరిపిన కాల్పుల ఫలితంగా 14 మంది గాయపడారు.

గేట్‌పాస్ విషయమై ఒక కార్మికునికి, కాపలాసిబ్బందికి మధ్యజరిగిన వివాదాలే తగ్గుముఖపడ్డ తరువాత ఈ అత్యవసర పరిస్థితిలో మిలటరీ పోలీసులు కార్మికులపై కాల్పులు జరిపి 14 మందిని గాయపరిచారు. గాయపడ్డ వారంతా హాస్పిటల్లో చికిత్సపొందుతున్నారు.

పోలీసుకాల్పులపై న్యాయ విచారణకు ఆదేశించాలని ఉత్తర్వులు జారీచేసినట్లు అధికార ప్రతినిధి ఒకరు ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

సభలు-సమావేశాలు

సంగారెడ్డి నియోజకవర్గం కమ్యూనిస్టు పార్టీ సమ్మేళనం, సాదుదూతాకులు, అభినందన సమావేశం 1-1-67 ఆదివారం ఉదయం 11 గంటలకు సంగారెడ్డిలో జరుగుతుంది. ఈ సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, నియోజకవర్గం అభ్యర్థి శ్రీ వేదుల వల్లి శ్రీకృష్ణగారు, ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. కాబట్టి సమ్మేళనం, సాదుదూతాకులు అభినందనలు నవలంతో రాబల నిండినా కార్యక్రమాలు జరుగుతాయని ఆశిస్తున్నారు.

రు. 1.4 కోట్ల జర్మనీ రుణం

బాన్, డిసెంబరు 21

పశ్చిమ్. డీజిల్ రైలుఇంజన్లను కొనుగోలు చేయడానికి వీలుగా పశ్చిమ జర్మనీ రు. 1.4 కోట్ల జర్మన్ మార్కులు భారతదేశం పంపజాలు చేసింది.

జర్మనీలో తయారైన యింజన్లనే యీ రుణంతో కొనాలి.

సంత్‌కు ఎవ్వరూ ఎలాంటి వాగ్దానాలు చెయ్యలేదట

చండీఘర్ తమదేనని హరియానా ముఖ్యమంత్రి శ్రీ భగత్

చండీఘర్ పంజాబ్‌దేనని హుకుమ్‌సింగ్

న్యూఢిల్లీ, డిసెంబరు 28

పంజాబ్ పరిహద్దు సంఘం చండీఘర్‌ను, హరియానాకు యివ్వాలనీ, అయితే దాన్ని పొరపాటుగా కేంద్రపాలిత ప్రాంతంగా చేశారనీ చండీఘర్, భాక్రానంగల్ తదితర సమస్యలపై సంత్ ఫతేసింగ్‌కు యెవ్వరూ యెలాంటి వాగ్దానాలు హామీగానీ యివ్వలేదని హరియానా ముఖ్యమంత్రి శ్రీ భగత్ దయాళ్ శర్మ నేడిక్కడ అన్నారు.

చండీఘర్, భాక్రానంగల్ ప్రాజెక్టు, లేక పంజాబ్ భాష మాట్లాడే ప్రాంతంగా చెబుతున్న మరి యితరప్రాంతం సమస్యపైగానీ, సంత్ ఫతేసింగ్‌కు, మెలాంబీబాగ్రాగానీ, హామీగానీ యివ్వబడలేదు. హరియానా ముఖ్యమంత్రి శ్రీ భగత్‌దయాళ్‌శర్మ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

"ప్రభుత్వ ఉన్నత వలవాద్యాలను నేను వివరణ జరిగాను. ప్రభుత్వానికి చెందిన, మే భాధ్య తాయుతమైన వ్యక్తిగాత పూర్వకంగా కానీ, లేక, మూలుగాగా గాని సంత్‌ఫతేసింగ్‌కు హామీలుయివ్వలేదని నేను నిర్ద్వంద్వంగా చెప్పదలచు కొన్నాను. వ్యక్తిగతంగా యెవరైనా వాగ్దానంచేస్తే, వ్రాతమూలకంగా హామీయిస్తే దానికి కేంద్ర ప్రభుత్వంగాని, హరియానా రాష్ట్రప్రభుత్వంగానీ బాధ్యులుగారని అయన అన్నారు.

హామీ యివ్వడానికి, మధ్యవర్తిత్వానికి పొసగదని ఆయన అన్నారు.

"మేము మధ్యవర్తిత్వానికి అంగీకరించాము, యే ప్రాంతానికి సంబంధించిగానీ, లేక మే అంశానికి సంబంధించిగానీ యింత వరకు హామీ యివ్వలేదు" అని ఆయన అన్నారు.

వాస్తవంగా మధ్యవర్తిత్వ పరిష్కార మార్గం తానే మొదలుపెడుతానని అన్నారు.

వివాద ప్రాంతాలను కమిషన్లుగానీ, కమిటీలుగానీ చేసే సమస్య లేదని అన్నారు. వివాదాలు ప్రధానమంత్రి మధ్యవర్తిత్వానికి వదలివేయాలని ఆయన అన్నారు.

సంతాప్ సరిహద్దుసంఘం, చండీఘర్‌ను హరియానాకు యివ్వమనేసంగతి, ఆ ఒక దాన్ని పొరపాటుగా కేంద్రపాలితప్రాంతంగా చేశారని అన్నారు.

"మా స్వంత గృహంలో మేము అప్పటిచ్చి వారంగా వుంటున్నాము. కాబట్టి తగ్గిస్తిని అంతం చేసి, చండీఘర్‌ను మాకు యివ్వాలని కోరుతున్నాము.

చండీఘర్‌ను, హరియానాకు యివ్వడం, సంతాప్ సరిహద్దు సంఘం చేసిన నిర్ణయాన్ని తల్లక్రిందులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన పనిగాదు. పరిపాలన లేక మధ్యవర్తి సరిపెడుతారని మేము నమ్మి నిత్తున్నాము."

మధ్యవర్తిత్వాన్ని మేము హర్షిస్తున్నాము.

పంజాబ్ పోట. ఉదా. హరియానా, పశ్చిమ్. తమిళనాడు, మధ్య, తెలుగుగ్రామ, లాలూర్, తంగిళ్ళలోని 27 గ్రామాలు, మరి కొన్ని హిందీభాష మాట్లాడే ప్రాంతాలు సరిహద్దుసంఘం పంజాబ్‌కు యిచ్చారనీ, వాటిని తిరిగి యివ్వాలని ఆయన అన్నారు.

మధ్యవర్తి యానాని చేయగలరని భావిస్తున్నానని ఆయన అన్నారు.

"భాగోళికంగా, సాంస్కృతికంగా, భాషరీత్యా చూచినా యీప్రాంతాలు మావే" అని ఆయన అన్నారు.

ఏదైనా సంప్రదింపు పుంటే జరపాల్సి నేరగం జరిపింప వచ్చునని అన్నారు. కొన్ని మతతత్వ పార్టీలు. వ్యక్తులు సమస్యను వాడ వేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు.

టేబిల్ టెన్నిస్ జాతీయ పోటీలు

మద్రాసు, డిసెంబరు 29

ఇక్కడ జరుగుతున్న టేబిల్ టెన్నిస్ 39 వ జాతీయ పోటీలలో మహారాష్ట్రీ ఢిల్లీ పురుషుల జట్లమధ్య మొదటి గ్రూపు పోటీలో ఢిల్లీ 5 గేమ్సు గెల్చి ప్రథమ స్థానం సంపాదించింది.

రెండవ గ్రూపులో రైల్వేజట్టు ఆంధ్రపై గెల్చింది.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కె. కె. అజాము 14 సంవత్సరాల కుర్రవాడు గోపాలన్ నాయర్ చేతిలో ఓడిపోయాడు.

బెంగాల్‌కు చెందిన బోస్ కూడా నాయర్ చేతిలో ఓడిపోయాడు. నాయర్ ఆట నేటి రాత్రి ఇక్కడ అందరినీ ఆకర్షించింది ఎదురుదెబ్బ కొట్టడంలో అద్భుత ప్రావీణ్యం చూపుతున్న నాయర్ ఆట పెద్ద పెద్ద ఆటగాళ్ళను కూడా భయభ్రాంతులను చేస్తున్నది.

మహిళల పోటీలో మద్రాసు, మహారాష్ట్రీ జట్లు ఒకటవ గ్రూప్‌లో చెరి నాలు ఆటలు గెల్చుకున్నారు. రెండవ గ్రూపులో మైసూరు జట్టు, రైల్వే జట్టు మూడు గేముల చొప్పున గెల్చింది పోటీలో ముందున్నారు.

భారతదేశానికి రష్యా టేబుల్ టెన్నిస్ జట్టు రాక

మద్రాసు, డిసెంబరు 29

భారత దేశంలో ఆడుకు టెబు పోటీలలో పాల్గొనడానికి సోవియట్ టేబుల్ టెన్నిస్ జట్టు నేడిక్కడకు చేరింది. వీరు ముందు కోయంబుత్తూర్‌లో జరిగే 28 వ జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ పోటీలలో పాల్గొంటారు. ఆ తరువాత 15 రోజుల పాటు దేశంలో పర్యటిస్తారు.

వీరు జనవరి 8 వ తేదీన కోయంబుత్తూరులోను, జనవరి 9 వ తేదీన బెంగుళూరులోను, జనవరి 11 వ తేదీన కలకత్తాలోనూ, జనవరి 13 న డిబ్రుఘర్‌లోను టెబుల్ టెన్నిస్ ఆడతారు. చివరి టెస్టు ఢిల్లీలో జనవరి 18 వ తేదీన ఆడతారు.

జట్టులో ఇద్దరు స్త్రీలు ఇద్దరు పురుషులు ఉన్నారు.

భారత పర్యటనకు వెస్ట్ ఇండీస్ క్రికెట్ నిపుణుడు ఫ్రాంక్ వోరెల్ రాక

బ్రిడ్జిటౌన్, డిసెంబరు 29

వెస్ట్ ఇండీస్ మాజీ క్రికెట్ స్కిప్పర్ సర్ ఫ్రాంక్ వోరెల్ భారతదేశ అతిథిగా ఆరువారాలు పర్యటనకు నేడు లండన్ నుండి న్యూఢిల్లీకి బయలుదేరారు. కలకత్తా, బొంబాయిలలో జరిగే భారత వెస్టు ఇండీస్ క్రికెట్ పోటీలను ఫ్రాంక్ వోరెల్ పరిశీలిస్తారు.

డేవిస్‌కప్ పోటీలను డి విరమించబోసని కృష్ణన్

మెల్బోర్న్, డిసెంబరు 29

టెన్నిస్ ఆటమీద తాను పైచేయిగా వలళ్ళు లేవని, భారత జట్టులో ఎంత చేయగలిగితే తిరిగి డేవిస్‌కప్ పోటీలలో పాల్గొంటూనే ఉంటానని భారత టెన్నిస్ ఆటగాడు రామనాథన్ కృష్ణన్ ఇక్కడ అన్నాడు.

డేవిస్‌కప్ చాలెంజ్ రౌండులో ఆస్ట్రేలియా హ్యూగ్ పుజియాం సంపాదించిన అనంతరం శ్రీ రామనాథన్ కృష్ణన్ మాట్లాడుతూ తాను రోజు ఆటలో తాను ఓడిపోతే కేవలం భయం వల్ల ఏమ్కువగా ఆడలేక పోయానని అన్నాడు.

సర్దుమణిగిన ఎ. ఐ. సి. సి. కార్యాలయం

న్యూఢిల్లీ, డిసెంబరు 29

కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం దాదాపు పూర్తికావటంతో, ఢిల్లీలోని కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంలో చాలవరకు సర్దుమణిగింది.

పార్టీ కార్యాలయం నుంచి ఈ వారాంతపు బులెటిన్, నియోజకవర్గాలకు త్వరలో మారుతుంది.

521 లోక్‌సభ స్థానాలు, 3443 శాసనసభా స్థానాలకు పార్టీ అధ్యక్షుల జాబితాలకు తుది రూపం యిచ్చేసినని కేంద్ర ఎన్నికలసంఘం రెండువారాల క్రితం మొదలు పెట్టడంతో, రాజధానికి అన్నదు వేషధారుల రద్దీ పెరగటం ప్రారంభించి ఇటీవల మరీ అధికమయింది.

కాంగ్రెస్ టిక్కెట్టు కోసం దరఖాస్తులు పెట్టినవారితో పాటు, వారి వందిమాగధులు పెద్ద కొలది రాజధాని వీధుల్లో తిరుగుతుండటం సర్వసాధారణ విషయంగావుంది.

కేంద్రమంత్రులు, పార్టీపెంటు సభ్యులు వీరికి అవకాశ మేర్పాటు చేశారు.

పార్టీ కార్యాలయం సౌంతర్లో జీపులలో తిరుగుతుంటే, అటలేవారు టాక్సీలు పైన, లేకపోతే కాలినడకన ఆగ్రనాయకుల ఇండ్ల చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

ఎ. ఐ. సి. సి. కార్యాలయం కామరాజ్, ఇందిరాగాంధీల నివాసస్థానాలలో వున్న నం.7. జంతర్ మంతర్ రోడ్ పైన దరఖాస్తుదారుల పడిగాపులుపడి వుండటం సర్వసాధారణమయింది.

కాంగ్రెస్ నాయకులలో రెండు నిమిషాలు మాటాడే అవకాశం లభించిన మహాభాగ్యంగా వీరు భావించారు.

ఢిల్లీలో పనిచేస్తున్న పత్రికా ప్రతినిధులు, నెల కొల్పిన అతి పి భవనాల్లో ఒక్కటి అంత లేదు. ఈ భవనాల ముందున్న లాన్సు సిగరెట్ పీకలు, పుచ్చులు, వేరుసెనగ పొట్టులతో అసహ్యంగా తయారయ్యాయి. నీటిలోకి వేసిన జారేయిన తివాసీలు, పర్సివర్ చుట్టు కొట్టుకొని చీపర కర్రిస్తున్నాయి.

రాత్రి దున్నట్లు ముసుగు పెట్టుకొని పడుకొని కూడా దరఖాస్తుదారు తమ భవిష్యత్ గురించి సంప్రదింపులు జరుపుకుంటూ వుండటం పత్రికా విలేకరులను బాగా ఆకర్షించింది.

చలిలో వుండటానికి అంతగా అలవాటు పడని దక్షిణాదివారు ఢిల్లీ వాతావరణం కొంత ఇబ్బంది కలిగించింది. టక్కెట్లు ఆశించి ఢిల్లీలో చలిని భరించలేక అవసరమయిన దుస్తులుకూడా కొందరు తెచ్చుకోలేదు. కొంతమంది తన సహచరులను ఒకసంత్రి భాదీ భవన్‌నుంచి మరొకచోటు తెస్తానని యిచ్చారు.

యు.పి, బీహార్, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి ఎక్కువమంది ఢిల్లీవచ్చారు. వీరిలో నెల కొన్న చిన్నచిన్న జీవితకాలాలు, రెస్టారెంటులు అమోఘమైన వ్యాపారంచేశాయి.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక పార్లమెంటు సభ్యుని పక్కా బంగాళా తెల్లవారే సరికి ఎన్నికల కార్యాలయంగా మారిపోయింది. ఉదయానికల్లా టెలిఫోన్ల శబ్దం చెవులకు విశ్రాంతి చేసేటంతగా మొదలయ్యింది. వందలాదిమంది వచ్చిపోయే వారితో రద్దీ అపారంగా పెరగటంతో ఆ పార్లమెంటు సభ్యుడు ఒక హోటల్‌కు తనబస మార్చుకున్నాడు.

పార్టీ టిక్కెట్ ఎలా సాధించాలి? ఒకవేళ టిక్కెట్టే వస్తే ఎన్నికల్లో గెలవటం ఎలా? అనేటి ఢిల్లీ వచ్చిన వారందరికి తర్కనీయాంశం. దేశంలో సాగుతున్న నిరాహారదీక్షలు, ఆత్మహననం బెదిరింపులు, కమ్యూనిస్టులు వీరికి పట్టలేదు. అమృతసర్ వార్డుల కోసం రాజధాని వరాలు ఆతురతతో ఎదురు చూస్తున్నప్పుడు కూడా(రెండు రోజులక్రితం) ఎ.ఐ.సి.సి. కార్యాలయంముందు చేరిన వేలాది మందికి ఆగ్రహవ పట్టలేదు.

ఎ.ఐ.సి.సి కార్యాలయంలోకి పోతున్న పత్రికా విలేకరుల సహాయంతో లోపలున్న తమ నాయకులకి వీరు కబుర్లు పంపటం తరచు జరిగింది. దరఖాస్తులు వ్రాసేవారికి ఎ.ఐ.సి.సి కార్యాలయంముందు గిరాకీ బాగా పెరిగింది.

టిక్కెట్ల గోల సద్దుమణగటంతో ఎ. ఐ. సి. సి. కార్యాలయ సిబ్బంది ఇప్పుడు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే కట్టు కట్టలుగావడివున్న కాగితాలను ఒక పద్ధతిలో పేర్చి కట్టలుకట్టే పనికోసం రాత్రి పొద్దు పోయేదాక వుండకతప్పటంలేదు.

తిరుపతిలో విగ్గుల ఫ్యాక్టరీ

తిరుపతి, డిసెంబరు 29

మద్రాసులో పనిచేస్తున్న విగ్గుల ఫ్యాక్టరీకి తోడు తిరుపతిలో కూడ మరొక విగ్గులవ్యాకరీ నెలకొల్పాలని ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ నిర్ణయించింది. తిరుపతి దేవస్థానంలో లభించే తల వెంట్రుకలను ఆ ఫ్యాక్టరీలో వినియోగిస్తారు.

పై నిర్ణయానికి తుదిరూపం యివ్వడానికి కార్పొరేషన్ అధికారులు ఒకటి రెండు రోజుల్లో తిరుపతి సందర్శిస్తారని దేవాదాయ మంత్రి శ్రీ వి. నరసింహారావు నేటి ఉదయం పి. టి. ఐ.కి తెలియజేశారు.

అధికోత్పత్తికి కొత్త మిరియం తీగ

తిరువనంతపురం, డిసెంబరు 27

కేరళ రాష్ట్రంలోని కన్నూర్ జిల్లాలోని అలివరాంజలోని కన్నూర్ మిరియం పరిశోధన కేంద్రమిక్కడ సరికొత్త పరిశోధనలద్వారా మిరియంతీగ ద్వారా అధిక దిగుబడిని తీయవచ్చని కనుగొన్నారు.

తక్కువతీగ ద్వారా మామూలుప్రాంతీయ తీగ ఉత్పత్తికన్నా 4 రెట్లు ఉత్పత్తి చేయవచ్చని నేడిక్కడ అధికారయుక్తంగా తెలియజేశారు. తీగను నాటిన రెండవ సంవత్సరం నుండి తిరుగాడని తీగలుకూడ ఫలించడం ప్రారంభిస్తుంది.

నవీన పద్ధతులకు కూడా ఈ పంటను అధికం చేయటానికి వ్యవసాయదారులను లక్ష తీగలను నాటేలా కేరళ వ్యవసాయశాఖవారు ఇవ్వాలని భావిస్తున్నారు.

కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షద్వీపులకు వచ్చే పథకాలకోసం 2.264 కోట్ల రూపాయలు కేటాయించినట్లు అధికార ప్రకటన తెలుపుతూంది.

మూడవశతాబ్దిలోనే భారత, రష్యా సాంస్కృతిక సంబంధాలు

సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి వెల్లడి

మద్రాసు, డిసెంబరు 29

భారత, రష్యా దేశాలమధ్య మూడవ శతాబ్దంనుండి ఆరవ శతాబ్దం వరకుగల కాలంలోనే, సాంస్కృతిక సంబంధాలు వుండేవని, 13వ శతాబ్దంలో రష్యాలో వున్న కొయ్యపని తయారులు అంతకు ముందు కాలంనాటి భారతదేశంలోని కొయ్య చిత్రపటాలు ఒకేరీతిగా వున్నాయని, సోవియట్ యూనియన్, సాంస్కృతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ. జి. మార్కోవ్ నే డిక్కడన్నారు.

ఈయన శిల్పకారుడు, భారతీయ కళలలో నిపుణుడు గూడా.

సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల క్రింద ఆయన భారతదేశంలో ఒక నెలపాటు పర్యటిస్తున్నారు.

ఫిలోస్కాకు 50 మైళ్ళ దూరంలోవున్న మహాబలిపురానికి అలాంటివున్న చిత్రాలు, అజంతా, ఎల్లోరాలలోవున్న చిత్రాలను పోలివున్నాయని అన్నారు. మహాబలిపురం, కంజీవరం వెళ్ళారని, అది భారతదేశం బాగా అభివృద్ధిచెందిన వాలాకాలానికి నిర్మింపబడి వుండాలని ఆయన అన్నారు.

ఆయన నేడు హైదరాబాద్‌కు వెళ్ళారు. బొంబాయి, ఔరంగాబాద్, ఆగ్రా, ఖజురహోలో సందర్శిస్తారు.

లెసోథో ప్రధానిచే రాజు గృహ నిర్బంధం

లెసోథో, డిసెంబరు 29

లెసోథో రాజు మొషోషూ యిన ప్రధానమంత్రి గృహనిర్బంధంలో వుంచారు.

మాజీ బ్రిటన్ వలసగా వున్న బసూటో లాండ్ స్వాతంత్ర్యం పొంది, యిటీవలనే లెసోథోగా అవతరించింది.

రైఫిళ్ళతోను, శస్త్రవాయు సామాగ్రితోనూ, సైనికులురాజప్రాసాదంచుట్టూ కాపలా కాస్తున్నారు.

రాజకీయాలకు దూరంగా వుండవలసిందిగా లెసోథో ప్రభుత్వం రాజును గతంలో కోరింది.

ప్రధానమంత్రి లియూనా జోనథన్ లెసోథో రాజును గృహనిర్బంధంలో వుంచారని అత్యవసర పట్టం క్రింద ఆయన్ను గృహ నిర్బంధంలో వుంచారని లెసోథో రేడియో అధికారపూర్వకంగా ప్రకటించింది.

అనుమతి లేకుండా రాజప్రాసాదంలోకి రావడాన్ని నిషేధించారు.

లెసోథో రాజుకు 29 సంవత్సరాలు బ్రిటన్‌లోని ఆక్సఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదివారు. లెసోథోకు యిచ్చిన స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా ఆయన ప్రచారం ప్రారంభించారు. తనకు విస్తృతాధికారం కావాలని డిమాండ్ చేశారు. దేశాధినేతగా మాత్రమే వుండనని ఆయన తెలిపారు.

ఇందుకు ప్రభుత్వం తిరస్కరించింది.

రాజధాని మసూపోవద్ద రాజు అనుచరులకు, పోలీసులకు నిన్న జరిగిన సంఘర్షణలో 6 గురు మరణించగా, 10 మంది గాయపడ్డారు.

వివిధ రాష్ట్రాలలో ప్రధాని పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, డిసెంబరు 29

జనవరి 6, 19 తేదీల మధ్య ప్రధాని ఇందిరాగాంధీ మద్రాసు, మైసూరు, కేరళ, బొంబాయి, మధ్యప్రదేశ్ రాజస్థాన్‌లలో పర్యటిస్తారు.

మద్రాసు రాష్ట్రంలో జనవరి 6 నుంచి 8 వ తేదీ వరకు వుంటారు.

మద్రాస్, తిరుచ్చి, తంజావూరు, మదురై కోయంబత్తూరు, ఊటీలను ఈ సందర్భంలో సందర్శిస్తారు.

జనవరి 9 నుంచి 11 వ తేదీ వరకు మైసూరు రాష్ట్రంలోని మైసూరు, బెంగుళూరు, బళ్ళారి, హరిహర్, హుబ్లీ జిల్లాలను సందర్శిస్తారు.

జనవరి 12 న బొంబాయి

జనవరి 13, 14 తేదీల్లో కేరళలో పర్యటిస్తారు.

15, 16 తేదీలలో మధ్యప్రదేశ్‌లో పర్యటించి, 17 న ఢిల్లీ చేరుకుంటారు.

జనవరి 18, 19 తేదీలలో రాజస్థాన్‌లో పర్యటిస్తారు.

శ్రీ తుమ్మల సీతారామమూర్తి జన్మదినోత్సవం

పామర్రు, డిసెంబరు 26

శ్రీ ఓరుగంటి సుబ్బారావుగారి భవనంలో పామర్రు భారతీ సమితి ఆధ్వర్యమున తెలుగు లెంక శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి 66వ జన్మదినోత్సవం డిసెంబరు 25న జరిగింది. శ్రీ కరెడ్ల నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు.

వియత్నాం తీర జలాల్లో రష్యా జలాంతర్గాముల వార్త ఖండన

సైగాన్, డిసెంబరు 29

వియత్నాం తీర సముద్ర జలాల్లో సోవియట్ జలాంతర్గాములు తిరుగుతున్నవన్న వార్తకు ఆధారాలులేవని దక్షిణ వియత్నాం యుద్ధ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ దాన్ గుయెన్‌హువా అన్నారని దక్షిణ వియత్నాం అధికార వార్తాసంస్థ నే డిక్కడ పేర్కొన్నది.

సోవియట్ జలాంతర్గాములు కొన్ని వియత్నాం దక్షిణ అంతర్జాతీయ జలాలలో తిరుగుతున్నవని ఇటీవల కొన్ని స్థానిక పత్రికలు ప్రకటించాయి.

ఢిల్లీ అభ్యర్థుల ఎన్నిక

కామరాజ్ - ఇందిర వాగ్వాదం

న్యూఢిల్లీ, డిసెంబరు 29

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘ సమావేశంలో నిన్న ఢిల్లీ కాంగ్రెస్ నలుగురు అభ్యర్థులను గురించి పరిశీలించినప్పుడు, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మప్రకాశ్‌ల మధ్య తీవ్రమైన వాగ్వివాదం జరిగినట్లు తెలుస్తున్నది.

ఫలితంగా కేంద్ర మంత్రులు శ్రీ మోహన్ ధండ్‌వాల్, శ్రీ శ్యామ్‌నాథ్‌ల అభ్యర్థిత్వాలపై నిర్ణయం వాయిదా పడింది.

ఒక దశలో కామరాజ్ ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుణ్ణి గట్టిగా సమర్థించారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు 'మొఘల్ దర్బార్' లాగా తయారైనదని శ్రీమతి ఇందిరాగాంధీ వివరించినప్పుడు, అలాంటి ఆరోపణలే జాతీయ స్థాయిలో పార్టీపై కాంగ్రెస్‌పై కూడా చేయవచ్చునని శ్రీ కామరాజ్ వ్యాఖ్యానించారని తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తుండగా, శ్రీమతి ఇందిరా గాంధీ ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ సభ్యులను నిర్ణయించి ప్రకటించారు.

మెహర్‌చంద్‌ఖన్నా, శ్యామ్‌నాథ్‌ల అభ్యర్థిత్వాలను శ్రీమతి ఇందిరా గాంధీ బలపర్చారు. వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఖరారు చేస్తే, మిగతా అభ్యర్థులనుకూడా తర్జన లేకుండా ఆమోదించడానికి తనకు అభ్యంతరంలేదని శ్రీమతి ఇందిరాగాంధీ వాదించారు.

కాని, ఈ వాదనను శ్రీ కామరాజ్ అంగీకరించలేదు ప్రతి అభ్యర్థి పంచి, చెట్లలను పరిశీలించిన పిమ్మట మాత్రమే అభ్యర్థిత్వాలను ఖరారు చేయాలని శ్రీ కామరాజ్ వాదించారు.

మెహర్‌చంద్‌ఖన్నా, శ్యామ్‌నాథ్ తప్పిస్తే అభ్యర్థిత్వాలను మాత్రం మినహాయించి మిగిలిన అభ్యర్థులను కేంద్ర ఎన్నికల సంఘం నిన్న ఖరారు చేసింది.

మైనారిటీ ఓట్లుతో పరిపాలిస్తున్న కాంగ్రెసు

మసానీ విమర్శ

త్రిచూర్, డిసెంబరు 29

స్వతంత్రపార్టీ అధికారంలోకి వస్తే, పతుర్థ ప్రణాళికను బుట్టదాఖలు చేస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఆర్. మసానీ నేటి రాత్రి యిక్కడ చెప్పారు.

పతుర్థ ప్రణాళిక ద్వితీయ, తృతీయ ప్రణాళికల కంటేకూడా చెడుగావుందని ఆయన చెప్పారు.

కంట్రోళ్ళను పూర్తిగా గట్టుచేస్తామనీ అవినీతి అధికార నిరంకుశత్వం, ప్రభుత్వ శాఖలలో జాప్యంలేకుండా చేస్తామనీ, లైసెన్స విధానాన్ని రద్దుచేస్తామనీ, ఆయుధ ఉత్పత్తికి స్వస్తిచెప్పి, ప్రజలపై పన్ను భారం లేకుండా చేస్తామనీ ఆయన ప్రకటించారు.

రాబోయే ఎన్నికలలో లోక్‌సభలోను, రాష్ట్ర శాసనసభల్లోను కాంగ్రెసును ఓడించడమే తమ తక్షణ లక్ష్యమని నే డిక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ మసానీ చెప్పారు. గుజరాత్, రాజస్థాన్, ఒరిస్సాలలో స్వతంత్రపార్టీ అధికారంలోకి వస్తుందని కూడా చెప్పారు.

కాంగ్రెసు బాల కాలంనాటి మైనారిటీ ఓట్లతో దేశాన్ని పరిపాలిస్తోందనీ, అందుచేతనే తమ పార్టీ జనసంఘ, ప్రజాస్వామ్యేతరమైన, కేరళ కాంగ్రెసు వంటి ప్రతిక్రియాత్మక పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకుందని ఆయన చెప్పుకున్నారు.

కమ్యూనిస్టులు మాస్కోకు, పెకింగ్‌కు సంబంధించినవారనీ ఆయన నిందించారు. అందుచేతనే తమపార్టీ కాంగ్రెసును, కమ్యూనిస్టులను, వారి మిత్రులను ఓడించాలని వాంఛిస్తోందని మసానీ చెప్పుకున్నారు.

మైసూరులోని జూనియర్ ఇంజనీర్ల కోర్కెలు

సానుభూతితో పరిశీలించాలని మంత్రివర్గ నిర్ణయం

బెంగుళూరు, డిసెంబరు 29

జూనియర్ ఇంజనీర్ల రాజీనామావల్ల ఏర్పడిన పరిస్థితులను నేడు మైసూరుమంత్రి వర్గం సమీక్షించింది. జూనియర్ ఇంజనీర్లు పదవ ప్రతినిధివర్గాల ద్వారా తెలియజేసిన కోర్కెలను సానుభూతితో పరిశీలించాలని రాష్ట్రమంత్రివర్గం నిర్ణయించింది.

తర్వాత పబ్లిక్ వర్క్సు మంత్రిని జూనియర్ ఇంజనీర్ల ప్రతినిధివర్గం కలుసుకుంది. మంత్రివర్గ నిర్ణయాన్ని వారికి తెలియజేసి, ఆందోళనను విరమించి వెంటనే పనులలో చేరవలసిందిగా ప్రతినిధివర్గానికి మంత్రి సలహా యిచ్చారు.

కాంగ్రెసుకు బొంబాయి పారిశ్రామిక వేత్తచే రు. 2 లక్షల ఎన్నికల నిధి

న్యూఢిల్లీ, డిసెంబర్ 29

కాంగ్రెస్ ఎన్నికలనిధికి బొంబాయికి చెందిన పారిశ్రామికవేత్త ఒకరు రెండు లక్షల రూపాయల చెక్కును కొలది రోజుల క్రితం ఎ.ఐ.సి.సి కార్యాలయానికి పంపారు.

ఎన్నికల నిధికి కాంగ్రెస్ ఎంత మొత్తాన్ని విరాళంగా సేకరించవలసి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ దఫా పార్టీ ఎన్నికల నిధికి విరాళాలు అంతగా రావటంలేదని ఆయన అన్నారు.

రెండురోజులక్రితమే 2 లక్షల మొత్తం విరాళంగా అందినదని అన్నారు.

జాతీయ విద్యాసంఘ సిఫార్సులు

ఆమలు పరచాలని విజ్ఞప్తి

ఎర్నాకులం, డిసెంబరు 29

నేడిక్కడ జరిగిన అఖిల భారత సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ, కేరళ స్టేట్ సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ సంయుక్త సమావేశం జాతీయ విద్యాసంఘం చేసిన సిఫార్సులను అంగీకరించి, వాటిని అమలు జరపవలసిందిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుకోరింది.

సమావేశానికి ఉభయ సంఘాల అధ్యక్షుడు డాక్టరు సి. టి. కొత్తారాం అధ్యక్షత వహించారు.

సెకండరీ పాఠశాలల స్థాయిలో బోధనా భాష ప్రాంతీయ భాషవుండాలనీ, ఉన్నతవిద్యాలయ స్థాయిలో దేశమంతటా బోధనాభాష ఒకటే వుండాలనీ సమావేశం అభిప్రాయపడింది.

రొడీషియాపై పశ్చిమ జర్మనీ ఆర్థిక ఆంక్షలు

హేంబర్గు, డిసెంబరు 29

రొడీషియాపై పశ్చిమజర్మనీ ఆర్థిక ఆంక్షల్ని పటిష్టం చేసింది.

భవిష్యత్తులో రొడీషియా నుండుకులకు దిగుమతి లైసెన్సులు యివ్వరాదని ఆర్థిక మంత్రిత్వశాఖ అన్ని డిపార్టుమెంటులకు కొద్దిరోజులక్రితం ఒక సర్క్యులర్‌ను పంపింది.

ఈ చర్యవల్ల రొడీషియా నుండి ఎగుమతయ్యే ఆస్బెస్టాస్, మునిమిలుము, ఇనుము, క్రోం, వజ్రాలు, పొగాకు, తోళ్ళు, పొగ్గు, వర్మాలకు వర్తిస్తుంది.

ఖాలిస్థానీకి పశ్చిమ జర్మనీ ఎగుమతిచేసే ఆయుధాలను, సైనిక సామాగ్రిని యివ్వరాదని నిషేధించింది.

భారత్‌కు కెనడా రైలు ఇంజన్లు

ఒప్పందంపై సంతకాలు పూర్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 29

భారతదేశానికి 70 లక్షల డాలర్లమేరకు యివ్వడానికి భారత కెనడాలమధ్య కుదిరిన ఒప్పందంపై నేడే సంతకాలు జరిగాయి. ఆ ఒప్పందం ప్రకారం భారత రైల్వేలకు 30 మీటర్‌గేజ్ రైలు యింజన్లను కెనడా సప్లయి చేస్తుంది.

అవి 1400 అశ్వశక్తి కలిగిన డీసెల్ ఎలక్ట్రికల్ ఇంజన్లు, గంటకు 95 కిలోమీటర్లవేగంతో నడుస్తాయి. పశ్చిమ రైల్వేలోని విరాంగాం- రాజ్‌కోట్, కెటల్పూర్-జామ్‌నగర్, పురియా-ఎన్నూర్, ఆగ్రా సెక్షన్లలో ఆ యింజన్లు ప్రవేశపెట్టబడతాయి.

ఒప్పందంపైన ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ మస్. జగన్నాథ్, కెనడా విదేశీ సహాయశాఖ తరపున భారతదేశంలోని కెనడా హైకమిషనరు రోలాండ్ మిన్నర్ సంతకాలు పెట్టారు.

సింహళంలో భారత్ నూతన రాయబారి

శ్రీ గుణదేవియా నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 29

సింహళంలోని భారత రాయబారిగా శ్రీ దీపసేన్‌నదార్ స్థానంలో శ్రీ వై. డి. గుణదేవియాను భారత ప్రభుత్వం నియమించింది.

శ్రీ గుణదేవియా ఇటీవల వరకు రాష్ట్రపతి కార్యదర్శిగా వున్నారు.

మాజీపుల రాయబారిగా కూడా గుణదేవియా కొలంబో నుంచే వ్యవహరిస్తారు. 1967 జనవరిలో శ్రీ గుణదేవియా తన పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు.

జనవరి 2 న ఢిల్లీలో నాగ ప్రతినిధులతో ప్రధాన మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 29

నాగ అజ్ఞాత నాయకులతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జనవరి 2 న తిరిగి ఢిల్లీలో సంప్రతింపులు ప్రారంభిస్తారు.

ఢిల్లీకి వచ్చే నాగ ప్రతినిధివర్గంలో ఎవరెవరు వుంటారో యింకా తెలియలేదు. ఈ సమా ఇర్చలలో నాగ ప్రతినిధులు తమ కోర్కెలను ప్రతిపాదించగలరని తెలుస్తున్నది.

నిస్సైనిక మండలంలో అమెరికా బాంబులు

సైగాన్, డిసెంబరు 29

నిస్సైనిక మండలంలో నిన్న ఉత్తర వియత్నాం సైన్యాల కేంద్రాలపై అమెరికా విమానాలు బాంబులు వేశాయనీ, అందులో పరిసరాల్లో మూడు రవాణా గిడ్డంగులకు నాశనం చేశాయని. అమెరికా ప్రతినిధి ఒకరు నే డిక్కడ చెప్పారు.

సైగాన్‌కు ఈశాన్యంగా పోరాటం జరుగుతున్నట్లు తెలుస్తున్నదని, దక్షిణ వియత్నాంపై అమెరికా మి. 52 విమానాలు బాంబులు వర్షిస్తున్నట్లు పత్రికా వార్తలు పేర్కొంటున్నాయి.

హానోయ్, హైఫాంగ్‌లపై అమెరికా బాంబుల దాడి జరుపుతూనే వున్నాయి.

వియత్నాంగ్ విజృంభణ

సైగాన్‌కు ఈశాన్యంగా 138 మైళ్ళ దూరంలో టుయోన్‌ఫు మండలంలో ఒక రైలును వియత్నాంగ్ దళాలు నష్టపరచి ఇంజన్‌ను ధ్వంసం చేశాయి.

ఎలక్షన్ పబ్లిసిటీ

1967 జనవరి ఎలక్షన్స్‌కు మీకు కావలసిన కలర్ వాల్‌పోస్టర్లు, తోరణములకుపయోగించు పార్టీ గుర్తుగల కాగితం జండాలు, బేడ్జీలకు

సుధాకర్ లితో ప్రింటర్సు,
గాంధీనగరం : విజయవాడ - 3.
Telegrams : "SUDHA PRINT" Phones : 45o7 - 4688.
NAVIN.



sputnik
RUSSIAN DIGEST
(A Monthly Magazine for Everyone and about Everything)

A Digest of interesting, stimulating and selected articles published in the Soviet press contributed by 45 thousand Soviet Journalists working for 11 000 newspapers and magazines.

You will feel the tempo of life in the USSR, learn about vital subjects being discussed, get acquainted with the scientific achievements, meet screen and stage personalities, keep track of sports records and get recipes of national cuisine.

CONTRIBUTORS

Writers and poets, outstanding scientists, prominent Soviet genrals statesman and others.

THEY CONTRIBUTE

Memoirs, detective stories, reports, political essays, fiction and short stories, photo features, works of art, business information, advertising, aphorisms, fashion ideas, unusual hobbies and humour; of course.

Interductory Concessional Subscription Rates
(Valid only for 1967)

1 Year	—	Rs. 10-00
2 Years	—	Rs. 15-00
3 Years	—	Rs. 20-00
Single copy	—	Rs. 2-00

TAKE ADVANTAGE OF THE INTRODUCTORY CONCESSIONAL RATES

SUBSCRIBE WITH

Visalaandhra Publishing House
Eluru Road Centre :: Vijavawada 2
Visalaandhra Book House
Sultan Bazar :: Hyderabad.

ADMARK

విశాలాంధ్ర విద్యాభివృద్ధి సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొత్తగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: పీఠంపూడి లక్ష్మణమూర్తి. ముద్రణ: వ్యక్తిగత ఆదు ప్రింటర్స్, విజయవాడ-4.